విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 277 గురువారం 14 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 277 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 THURSDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

## త్వరలో హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య: ప్రధాని మోదీ

లఖ్‌నవూ: త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని..రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బిహార్‌లోని దర్భంగా(%ఖుతీఎ్ట్రఖుఅ్ట్రఖు%)లో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్(%ఱూ××మీూ%)కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు.బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎంవీఏ గెలిచిందో.. కాంగ్రెస్‌కు 'మహా' ఏటీఎం: అమిత్ షా



జల్గావ్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి గెలిస్తే.. మహారాష్ట్రను కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.రాష్ట్రంలోని వనరులను ఉపయోగించుకొని, నిధులను విత్‌డ్రా చేసి దిల్లీకి తరలిస్తారని ఆరోపించారు. ఈ నెల 20న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ జల్గావ్ జిల్లాలోని చాలిస్‌గాన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. భాజపా సారథ్యంలోని మహాయుతి కూటమికి ఓటు వేసి గెలిపిస్తే.. ప్రధాని మోదీ సహకారంతో మహారాష్ట్ర మరింతగా అభివృద్ధి చెందుతుందున్నారు.ఝూర?ండ్‌లో భాజపా ప్రభుత్వమే ఏర్పాటువుతుందని ధీమా వ్యక్తం చేసిన అమిత్ షా.. మహారాష్ట్రలోనూ 'మహాయుతి' గెలుపు ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నకిలీ హామీలతో ప్రజలను తప్పుదోవపట్టించడమే ఇందుకు కారణమన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగ ప్రతి అసలైంది కాదని.. అది నకిలీదన్నారు. కొందరు పాత్రికేయులు దాన్ని చూడగా.. అందులో ఖాళీ పేజీలే ఉన్నాయన్నారు. నకిలీ ప్రతిని చూపించి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం ద్వారా బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను అవమానించారని ధ్వజమెత్తారు.గత యూపీఏ పాలనలో ఓటు బ్యాంకు రాజకీయాలతో దేశంలో నక్సలిజం, ఉగ్రవాదం సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ రాజకీయమంతా మోసంతోనే నడుస్తుందని.. మహారాష్ట్రలో 'మహాయుతి' ప్రభుత్వం వచ్చాక పెట్టుబడులు తగ్గిపోయాయని ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ, ఏక్‌నాథ్ శిందే సారథ్యంలో 'మహాయుతి' పాలనలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో మహారాష్ట్ర నంబర్ వన్‌గా నిలిచిందని తెలిపారు. శరద్ పవార్‌ను టార్గెట్ చేస్తూ.. ఆయన సీఎంగా, కేంద్రమంత్రిగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేసినా మరాఠా భాషకు ప్రాచీన హోదా కల్పించేందుకు కృషిచేయలేదని విమర్శించారు.

## తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టం: హోం మంత్రి అనిత




అమరావతి: సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా నేతలు ఎలాంటి వ్యక్తులకు మద ్దతిస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు."కొందరి పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయి. జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారు. వాళ్లు పెట్టిన పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసింది. తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం చేశారు. ఆ తర్వాత పోస్టులు డిలీట్ చేశారు. అయినా, వారిని వదిలిపెట్టం.. కేసులు నమోదు చేస్తాం. మహిళలను ఏదైనా అంటే రాయల సీమ వాసులు ఊరుకోరు. సొంత తల్లిని, చెల్లిని తిట్టినవారిని జగన్ ఏంచేయలేకపోయారు. మీ తల్లిని, చెల్లిని తిట్టిన వారిని మేం అరెస్టులు చేస్తున్నాం" అని హోం మంత్రి తెలిపారు.




## శ్రీలంక చేసే బడ్జెట్-సూపర్ సిక్స్ తప్పించుకోవడానికే- వైఎస్ జగన్ ఫైర్..

అమరావతి: ఏపీ శ్రీలంక అయిపోతుందంటూ గతంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరి వంటి కూటమి నేతలు వైసీపీ హయాంలో చేసిన ప్రచారాన్ని మాజీ సీఎం జగన్ ఇవాళ మరోసారి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్ ఎలా ప్రవేశపెట్టారంటూ వారిని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అవుతుంటే ఇప్పుడు బడ్జెట్ ను నామ మాత్రంగా ప్రవేశపెట్టారని ఆరోపించారు. గతంలో కూటమి నేతలు చెప్పిన మాటల్ని జగన్ గుర్తు చేశారు.గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం శ్రీలంక అయిపోతుందంటూ ఓ పద్ధతి ప్రకారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తమకు అనుకూలమైన ఎల్లో మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేశారని జగన్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్ని తప్పించుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. అధికారం చేపట్టిన

4వ పేజీలో



## వయనాడ్ ప్రజలు ఓ ఛాన్స్ ఇస్తారని భావిస్తున్నా: ప్రియాంకా గాంధీ

వయనాడ్: కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా పరిశీలించారు.

4వ పేజీలో




## అవును నేనే పట్టించా.. సొంత కార్యకర్త అరెస్టుపై అంబటి షాకింగ్..

అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతల్ని టార్గెట్ చేసిన సోషల్ మీడియా కార్యకర్తల్ని పోలీసులు వెంటాడుతున్నారు. రాష్ట్రంలో పలు

4 వ పేజీలో

## జడ్జిలా వ్యవహరించి స్థిరాస్తుల కూల్చివేత తగదు బుల్డోజర్ న్యాయంపై సుప్రీం తీర్పు



దిల్లీ: వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది.అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం

4వ పేజీలో

## 'మీ కాళ్లపై మీరు నిల్చోవడం నేర్చుకోండి'.. అజిత్ పవార్ వర్గానికి సుప్రీం చురక



దిల్లీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఎన్‌సీపీ చీఫ్ అజిత్ పవార్‌కు సుప్రీం కోర్టులో నిరాశ ఎదురైంది. ఎన్‌సీపీ వ్యవస్థాప ˘కుడైన శరద్ పవార్ ఫొటోలు, వీడియోలు ఎన్నికల ప్రచారంలో వినియో గించొద్దని ఆదేశించింది. అలాగే సొంతకాళ్లపై నిల్చోవడం నేర్చుకోవాలని చురకలు వేసింది.గతేడాది ఎన్‌సీపీ నుంచి చీలిపోయి మెజార్టీ ఎమ్మెల్యేలతో కలిసి భాజపా- శిందే సర్కారుకు మద్దతు పలికిన అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయన వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలూ మంత్రులయ్యారు. దాంతో పార్టీ రెండుగా చీలిపోగా.. అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్‌సీపీగా ఎన్నికల సంఘం గుర్తించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీలో ఎక్కువమంది ఎమ్మెల్యేలు కలిగిన అజిత్ వర్గమే పార్టీ చిహ్నం, ఎన్నికల గుర్తును దక్కించుకుంది. అయితే ప్రస్తుతం జరుగుతోన్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్ పవార్ దృశ్యాలను వాడుతున్నారని ఆరోపిస్తూ ఆయన మద్దతుదారులు సుప్రీంను ఆశ్రయించారు. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది.




## అసభ్యకర పోస్టులు.. వారిపై కేసులు పెడితే తప్పేంటి?: హైకోర్టు

అమరావతి: అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముందని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. జడ్జిలను కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించింది.పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి ఉత్తర్వులను ఇవ్వలేమంది. కేసులపై అభ్యంతరముంటే నేరుగా కోర్టును ఆశ్రయించాలని చెప్పింది. పిల్ వేయడానికి వీలు లేదని పేర్కొంది. సామాజిక మాధ్యమ కార్యకర్తలపై మూకుమ్మడిగా కేసులు పెడుతున్నారని విజయబాబు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానంఈమేరకు వ్యాఖ్యలు చేసింది.

4వ పేజీలో

# ఎడిటోరియల్

## నిధులు రావాలి! నిశ్చయం కావాలి!

పర్యావరణ మార్పుల సమస్యపై ప్రపంచ దేశాలు మరోసారి చర్చకు కూర్చున్నాయి. పర్యావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) శిఖరాగ్ర సదస్సు 'కాప్-29' అజర్‌బైజాన్‌లోని బాకూలో సోమవారం మొదలైంది.బొగ్గు, ముడిచమురు, సహజవాయువుల వినియోగం నుంచి దూరం జర గాలని చరిత్రాత్మక ఒప్పందం కుదిరిన ఏడాది తరువాత జరుగుతున్న ఈ 12 రోజుల మేధామథనం అనేక విధాల ప్రాధాన్యం సంతరించుకుంది. గడచిన 2023, ఆ వెంటనే వర్తమాన 2024... ఇలా వరుసగా రెండో ఏడాది కూడా అత్యధిక వేడిమి నిండిన వత్సరంగా రుజువవుతున్న వేళ జరుగు తున్న సదస్సు ఇది. అలాగే, అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన కొద్ది రోజులకే ఇది జరుగుతోంది. పర్యావరణ సంక్షోభం వట్టి నాటకమన్నది ఆది నుంచి ట్రంప్ వైఖరి కావడంతో మిగతా ప్రపంచమంతా బాకూ వైపు ఆసక్తిగా చూస్తోంది.నిజానికి, ఈ 2024 చరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రతా నామ సంవత్సరం కానున్నట్లు కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ లాంటి నివేదికలు సూచిస్తున్నాయి. పారిశ్రామికీకరణ ముందు నాటి కన్నా 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర ఉష్ణోగ్రత ఎక్కువైన తొలి ఏడాదే ఇదే కానుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్యవసానంగా కరవు, తుపానులు, వరదలు ప్రపంచమంతటిపై ప్రభావం చూపుతున్నాయి. ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కాప్-29 జరుగుతుండడం గమనార్హం. గమనిస్తే, ప్రపంచ కాలుష్య ఉద్గారాలలో ఇప్పటికే చైనా ప్రథమ స్థానంలో, అమెరికా రెండో స్థానంలో ఉంటే, భారత్ మూడో స్థానంలో నిలిచింది. అయితే, ఈసారి సదస్సుకు అమెరికా, చైనా, భారత్, బ్రిటన్, జర్మనీ, బ్రెజిల్, ఫ్రాన్స్ దేశాల అగ్రనేతలు హాజరు కావడం లేదు.అధ్యక్షుడు బైడెన్ రావట్లేదు. కొత్తగా ఎన్నికైన ట్రంప్ ఎలాగూ రారు. అయితేనేం, అమెరికా ప్రభావం ఈ కాప్-29పై అమితంగా ఉండనుంది. నిరుటి చర్చల్లో చేసుకున్న ప్రధాన వాగ్దానానికి కట్టుబడడంలో అనేక దేశాలు విఫలమయ్యాయి. ఉదాహరణకు, అన్ని దేశాల కన్నా అత్యధికంగా ముడిచమురును ఉత్పత్తి చేస్తున్న అమెరికా తన పద్ధతి మార్చుకోనే లేదు. ఇప్పుడు ట్రంప్ గద్దెనెక్కినందున చమురు ఉత్పత్తి, వినియోగం పెరుగుతుందే తప్ప తగ్గే సూచన లేదు. పర్యావరణ పరిరక్షణ చర్యల నుంచి అమెరికా పూర్తి దూరం జరిగినా జరగవచ్చు. ఇది ప్రమాద ఘంటిక. అగ్ర దేశాలు హాజరు కాకున్నా సమస్య తీవ్రతయితే మారదు. వాతావరణ సంక్షోభ నివారణకు మరిన్ని నిధులవసరం. అందుకే, కాప్-29 కొత్త వాతావరణ పరిరక్షణనిధిని ప్రాధాన్యాంశంగా ఎంచుకుంది.వర్ధమాన దేశాలు తమ ఉద్గారాల సమస్యను దీటుగా ఎదుర్కొని, పెరుగుతున్న వాతావరణ ముప్పును వీలైనంత తగ్గించాలంటే ఆ దేశాలకు తగినంత ఆర్థిక సహాయం అవసరం. అందుకు 100 బిలియన్ డాలర్ల వార్షిక లక్ష్యాన్ని 2009లోనే నిర్ణయించారు. 2020 కల్లా దాన్ని చేరాలని భావించారు. కానీ, అంతకంతకూ పెరుగుతున్న వాతావరణ సంక్షోభ పరిస్థితుల మధ్య ఆ నిధులు ఇప్పుడు ఏ మూలకూ రావు. కాబట్టి, వర్తమాన పరిస్థితులకూ, అవసరాలకూ తగ్గట్టు దాన్ని ఇప్పుడు సవరించుకోవాల్సిన పరిస్థితి. భాగస్వామ్య పక్షాలైన 198 దేశాలకూ వీటో ఉన్న నేపథ్యంలో ఏకాభిప్రాయ సాధన సులభమేమీ కాదు. అలాగే, ఈ మొత్తంలో ఎంత మేర ప్రజాధనం సేకరించా లనేది కూడా కీలక ప్రశ్నే. అనేక దేశాలు ఆర్థిక భారంతో ఉన్న వేళ దీని పైనా అందరి వైఖరీ ఒకేలా లేదు. అయితే, చర్యలు చేపట్టడం ఆలస్యమైన కొద్దీ మరింత భారీగా నిధులు అవసరమవుతాయి.నిధులెంత కావాలన్నదే కాదు... వాటిని ఎలా సేకరించాలి, పర్యావరణ మార్పుల కష్టనష్టాల నుంచి కోలుకొనేందుకు దేశాలకు ఎలా ఆ నిధుల్ని పంచాలి, సంక్షోభ పరిష్కారానికి రూపొందించాల్సిన ఆర్థిక వ్యవస్థ ఏమిటనేది కూడా సదస్సులో కీలక చర్చనీయాంశాలే. పర్యావరణ, ఆర్థిక, మానవ నష్టాలను నిరోధించాలంటే పరిస్థితి చేతులు దాటక ముందే ఉద్గారాల్ని తగ్గించడం కీలకం. వాతావరణ ఉత్పాతాలతో విస్తృతంగా నష్టం, పర్యవసానాలు తప్పవు. నష్టం పెరిగిన కొద్దీ ఆ దేశాల పునరుజ్జీవానికి మరింత ఖర్చవుతుంది. ఇప్పటికే ఉక్కిరిబిక్కిరి అవుతున్న పుడమి పరిస్థితి మరింత క్షీణించకుండా ఉండాలంటే, తక్షణ చర్యలు అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు గతంలో కోవిడ్-19 సమయంలో తమ పౌరులకూ, వ్యాపారాలకూ అండగా నిలిచేందుకు 48 నెలల్లోనే దాదాపు 8 లక్షల కోట్ల డాలర్లను అందించి, ఆ సవాలును ఎదుర్కొన్నాయి. అప్పటి కోవిడ్‌లానే ఇప్పుడీ పర్యావరణ మార్పు సమస్యనూ అంతే అత్యవసరంగా చూడడం ముఖ్యం. ప్రజాధనంతో పాటు ప్రైవేట్ రంగ ఆర్థిక సాయం కూడా లేకుంటే కష్టమని కాప్-29 బాధ్యులు సైతం తెగేసి చెబుతున్నారు.హరిత పర్యావరణ నిధి అంటూ పెట్టినా, సమకూరింది తక్కువే. ఇప్పటికైతే ఏటా కనీసం లక్ష కోట్ల డాలర్ల అవసరమంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు బాధ్యతను విస్మరించి వ్యవహరిస్తుండడంతో, వర్ధమాన దేశాల స్వచ్ఛ అభివృద్ధి, దారిద్ర్య నిర్మూలనకు గండి పడుతోంది. అసలు ఆ నిధుల్లోనూ 60 శాతం పైగా రుణాలైతే, 30 శాతం పైగా ఈక్విటీలు. కేవలం 5 శాతమే గ్రాంట్లు. అసలే కునారిల్లుతున్న అనేక పేద దేశాలకు ఇది మోయలేని భారమే. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని, కాప్-29 చర్చించడం ముఖ్యం. బలమైన ఆర్థికవ్యవస్థగా రూపొందుతున్న భారత్ సైతం చొరవ తీసుకోవాలి. హరిత ఇంధన టెక్నాలజీ, పరిశోధన - అభివృద్ధి, తక్కువ ఖర్చు పరిష్కారాల వైపు ప్రపంచం దృష్టి సారించేలా చూడాలి. ఏమైనా, గండం గట్టెక్కాలంటే మరిన్ని నిధులు కావాలి. అదీ వేగంగా అందాలి. వనరుల సమీకరణ సాధ్యమేనని చరిత్ర చెబుతోంది గనక, ఇప్పుడిక రాజకీయ కృతనిశ్చయముందా అన్నదే ప్రశ్న. ఈ 12 రోజుల సదస్సులో దానికి సమాధానం స్పష్టం కానుంది.

## ప్రతి అంగన్వాడి కేంద్రానికీ మౌలికసదుపాయాలు ఏర్పాటు చేయాలి:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల)నవంబర్ 13: ప్రతి అంగన్వాడి కేంద్రానికీ తాగునీరు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్ల పై అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ చాంబర్లో బుధవారం ఆయన సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అసౌకర్యం లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. తాగునీటి సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాలు జిల్లాలో 458 ఉన్నాయన్నారు. మరుగుదొడ్లు లేని అంగన్వాడీ కేంద్రాలు 190 ఉన్నాయన్నారు. కనీస సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. ఒక కేంద్రంలో ఒక మరుగుదొడ్డి నిర్మాణం కొరకు రూ.36,000 లు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల కొరకు రూ 6.40 లక్షలు నిధులు విడుదలయ్యాయన్నారు. అలాగే తాగునీటి కొళాయిలు ఏర్పాటు కొరకు ఒక్కొక్క కేంద్రానికి రూ.17,000లు చొప్పున నిధులు కేటాయించిందన్నారు. 458 కేంద్రాలకు రూ.77.86 లక్షలు నిధులు విడుదలయ్యాయని వివరించారు. తాగునీటి సౌకర్యానికి ప్రస్తుతం కేటాయించిన నిధులు చాలడం లేదని, దూరం నుంచి పైప్ లైన్ వేయడం లేదా బోర్లు వేయాల్సి వస్తుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్ కు నివేదించారు. అదనంగా రూ.45 లక్షలు నిధులు అవసరమని అంచనాలు వేసి కలెక్టర్ కు విన్నవించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఆయా పంచాయతీల అనుసంధానంతో అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. వేగంగా పనులు చేపట్టాలని, నిర్లిప్తం ఉండరాదని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో అన్నదానం మహా పుణ్యం -ఎస్సై మోహన్ నాయక్



రాయల్ జర్నలిజం (వీరబల్లి) నవంబర్ 13: కార్తీక మాసంలో అన్నదానం మహా పుణ్య కార్య క్రమమని ఎస్సై మోహన్ నాయక్ తెలిపారు. బుధవారం హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన వన భోజనాల కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్తీక మాసంలో బంధువులు, స్నేహితులుతో కలసి చెట్ల నీడలో కలసి భోజనం చేస్తే మంచిది అన్నారు. కార్తీక మాసం వచ్చింది అంటే ప్రతి ఇంట్లో ఒక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమం లో పాల్గొన్నవారి చేత యోగ గురువులు సతీష్, జంగమయ్య, నటరాజ్ మెడిటేషన్ గురుంచి వివరించారు. అనంతరం ఎస్సై మోహన్ నాయక్ ను శాలువా జ్ఞాపిక తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఏఎస్సై వెంకటేశ్వర్లు,రాజశేఖర్, రాజేంద్ర, శేఖర్, రమణ, అయ్యప్ప భక్తులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం:రాష్ట్ర పోరు



రాయల్ జర్నలిజం (కాకుమాను) సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కాకుమాను మండలంలో బుధవారం ఆటో ప్రచార కార్యక్రమాన్ని గ్రామాలలో కరపత్రాల పంచుతూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కొండపాటూరు, కాకుమాను గ్రామాలలో ప్రచారం నిర్వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు వెంటనే నిధులు కేటాయించి, ఈ ప్రాంత ప్రజల త్రాగు, సాగునీటి అవసరాలను తీర్చాలని కోరారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానికంగా వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కాకుమాను ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు ఉన్న ఎస్టీ నిరుపేదలకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. మండలంలో రోడ్లు, డ్రైనేజ్ లను వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. కౌలు రైతులందరికీ భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు ఇతర ప్రభుత్వ పథకాలను అందించాలని కోరారు. మధ్యాహ్న భోజనం, అంగన్వాడి, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాలని కోరారు. ఇసుక కొరతను నివారించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరికేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల మీద దాడులు, అత్యాచారాలను నివారించాలని కోరారు. పై డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి వెంకట స్వామి కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వీరబల్లి ఎంఈఓ కృష్ణయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలి




రాయల్ జర్నలిజం (వీరబల్లి) నవంబర్ 13: వీరబల్లి మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యూ ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర రాజంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చామకూర శ్రీధర్ గారితో మాట్లాడుతూ వీరబల్లి మండలంలోని సానిపాయి గ్రామంలో నేతి వెంకటపల్లి గ్రామంలో పేద విద్యార్థులను ఆసరాగా చేసుకుని సరైనటువంటి విద్యను అందించకుండా మారుమూల ప్రాంతంలోని తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైష్ణవి హై స్కూల్ లో కనీస అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయించకుండా ఇంకా గ్రామంలోనే ఇంటర్ డిస్ క్వాలిఫైడ్ డిగ్రీ మరియు బీటెక్ డిస్క్ క్వాలిఫైడ్ అయిన విద్యార్థుల చే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ పేద ప్రజల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వీరబల్లి మండల %ఎవశీ% గారికి సమస్యను వివరించగా విచారణ జరపటయే కాకుండా మాకు తప్పుడు సమాచారం అంటే అంత క్వాలిఫైడ్ బి ఈ డి ఎం ఈ డి విద్యార్థులచే విద్య భోజనం జరుగుతుందని జీవో నెంబర్ 1 గవర్నమెంట్ రూల్స్ ప్రకారమే పాఠశాలలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆ పాఠశాలకు వత్తాసు పలుకుతున్నారు. అర్జీదారులను గోప్యంగా ఉంచాలని ప్రభుత్వాలు పలుమార్లు అధికాలకు తెలియజేస్తున్నప్పటికీ ఈ ఎంఈఓ గారు ఉల్లంఘిస్తున్నారని కావున ఆ ఎంఈఓపై విచారణ జరిపి తక్షణమే వీధిలో నుంచి తొలగించాలని వారు కోరారు.

## నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలు...



రాయల్ జర్నలిజం( అన్నమయ్య జిల్లా) లక్కిరెడ్డిపల్లె నవంబర్13: నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం విశేష కృషిచేయడంతో పాటు స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా, ప్రపంచంలో గొప్పదేశంగా భారత్ ఎదగడానికి నెహ్రూ గారు చూపిన దార్శనికత, ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశకాలన్నారు.దేశానికి ఒక దశ ,దిశను చూపిన నెహ్రూ గారి ఆశయ సాధనకు , భావితరాల భవిష్యత్తే లక్ష్యంగా కలసికట్టుగా అందరం కృషి చేద్దామన్నారు.బాలల వికాసానికి అన్ని వనరులు కల్పిస్తేనే మంచి ఫలితాలు కలుగుతాయన్నారు.బాలల హక్కుల పరిరక్షణకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.చిన్నారులే దేశానికి వెలకట్టలేని ఆస్థి.. తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలు వారు ..ఆ చిన్నారులకు మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి చదువు ఒక్కటేనని తలంచి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి గత జగన్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఆయన గుర్తుచేశారు. జగన్ హయాంలో అమ్మఒడి, విద్యాదీవెన,వసతి దీవెన, విద్యా కానుక, గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తదితర పథకాలతో నాణ్యమైన విద్యను అందించి విద్యారంగాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బలోపేతం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వెనక కాదు వెనకాల పడిపోయిన లక్కిరెడ్డిపల్లి మండలం





రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె నవంబర్13( అన్నమయ్య జిల్లా): మార్కెట్ యార్డ్ ఉంది 17 ఎకరాలలో రైతులకు ఉపయోగంలో లేదు. దాని పక్కనే. సిరికల్చర్ డిపార్ట్మెంట్ ఉంది పుస్తకాలలో. రైతులకు ఉపయోగం లేకుండా మూల పడింది. దాని ప్రక్కనే. సోషల్ నర్సరీ ఉంది.చెట్లు పెంపకం. అది కూడా గవర్నమెంట్ రికార్డుల్లో ఉంది. కాలుష్యం తగ్గించి ఆక్సిజన్ పెంచేదానికి. చెట్లు పెంచి ప్రజలకు ఇవ్వలేని దుస్థితి. లక్కిరెడ్డిపల్లి మీదుగా మదనపల్లెకు. రైల్వే రూట్ వస్తాదని నాలుగు దశాబ్దాల నుంచి చెప్తా ఉండారు. కానీ మా లక్కిరెడ్డిపల్లె ప్రజలకు ఆభాగ్యం కూడా దక్కేటట్టు లేదు. రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా. చంద్రబాబు నాయుడు గారు. ప్రజలకు తాగునీరు అందించే కార్యక్రమం రెండు రూపాయలకే వాటర్ ఇవ్వాలని. ప్లాంట్ ఇచ్చినారు ఉంది. ప్రజలకు తాగునీళ్లు ఇవ్వలేని దుస్థితిలో మరుగున పడింది. 2000 మందికి పైగా ఉన్న మైనార్టీలకు ఉన్న మైనార్టీలకు లక్కిరెడ్డిపల్లి మండలంలో సాధికాన కట్టిస్తామని స్థలము గవర్నమెంట్ ఇచ్చింది సంవత్సరాలు గడిచిన. సాధికాన కట్టి ఇవ్వడం లేదు. వేంపల్లి రాయచోటి. వేంపల్లి రాయచోటి రోడ్డు మొదలుపెట్టి రెండు సంవత్సరాలు అయింది గోతులు తీసి వదిలేసినారు. వర్షం వచ్చినప్పుడు ఎంతమంది పడి కాళ్లు చేతులు ఎదిగినాయో లెక్కలేనంతమంది. ఇవన్నీ చాలా లక్కిరెడ్డిపల్లె వెనక పడడం కాదు ఎనకాల పడింది అనడానికి. చెప్పుకుంటూ పోతే చాంతాడంత వెనకబడిన చరిత్ర లిస్ట్ ఉంది లక్కిరెడ్డిపల్లి చరిత్ర ఇంత వెనక పడడానికి కారణం మాకెందుకులే మా పనులు మా జరుగుతున్నాయి కదా అని ప్రజలు అనుకోవడం నాయకులు ఎప్పుడూ తప్పు ఉండదు సమస్యల వాళ్ళ ముందు పెడితే తప్పకుండా స్పందిస్తారు మనకోసం అయితే కాదు కదా మన అందరి కోసం ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచించి కూటమి ప్రభుత్వంలో ఉన్న శ్రీ గౌరవనీయులైన ఆంధ్ర రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రివర్యులకు దృష్టికి తీసుకెళ్లవలసిందిగా అందరి బాధ్యతగా లక్కిరెడ్డిపల్లి మండలం మంచి కోసం భావితరాల కోసం మనమందరం పాటుపడదాం

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# పెచ్చు మీరు పోతున్న భూకబ్జాలు

- ప్రభుత్వాలు మారనా.... ఆగని భూకబ్జాలు.
- కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవిన్యూ యంత్రాంగం....?
- గతంలో (వసూళ్ల కోసం) ఇన్చార్జిగా పని చేసిన వారికి ప్రస్తుతం వీఆర్వో బాధ్యతలా...?
- ప్రశ్నిస్తున్న వారిపై వేధింపులు.....?
- జగనన్న కాలనీ చుట్టూ...... మొత్తం దోపిడినే
- రాజకీయ ఒత్తిళ్లకు బలైపోయిన రెవెన్యూ యంత్రాంగం.











రాయల్ జర్నలిజం,(రాయచోటి), నవంబర్ 13:- జిల్లాలో పెచ్చు మీరు పోతున్న భూకబ్జాలను అడ్డుకునేందుకు గతంలో రీసర్వే పేరుతో కమిటీలు ఏర్పాటు చేసి అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం పరిధిలోని అన్ని గ్రామాల రెవిన్యూ పంట పొలాలలో అంతులేకుండా జరుగుతున్న భూ ఆక్రమణ అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ అధికారులతో రీసర్వే చేశారు. ఈ గ్రామ పొలాలకు సంబంధించి రికార్డులను రీసర్వే కోసం అధికారులు వీఆర్వోలను, సర్వేలను, వీఆర్ఏలను టీంలుగా విభజించి సర్వే సిద్ధం చేశారు. ప్రతి సర్వే నెంబర్ తనిఖీ చేసి ఎవరు పొలంలో ఉన్నారు, ఎవరు ఆక్రమంలో ఉన్నారు, ప్రభుత్వ భూమి ఎంత,పట్టా భూమి ఎంత మేరకు ఉంది, ఎవరు ఆ దినంలో ఉంటుంది, వంక, వాగు మరియు కుంటలు, పరంపోగుభూములు ఎంత మెరుగు ఉన్నవి, దేవాదాయ భూములు ఎన్ని, గ్రామపంచాయతీకి సంబంధించిన భూములను, అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయని వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు నివేదించారు. రీసర్వే తర్వాత భూ అక్రములపై నెగ్గు తేల్చాల్సిన ప్రభుత్వ అధికారులు..... ప్రభుత్వాలు మారడంతో పలు రకాల కారణాలు చెప్పి ఈతతంగాన్ని అట ఎక్కించేశారు. అక్రమాలకు కేరాఫ్ నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీజగనన్న కాలనీ నిర్మాణానికి సేకరించిన భూముల్లో అవినీతి రాబంధువులు చొరబడ్డారు. భూములు ఇచ్చిన రైతులకు కాలనీ ఏర్పాటు అవసరం తిరిగి కొంతమేర రైతులకు భూమిని ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్మాణ సమయంలో చేసిన ఒప్పందాలను కొందరు రాజకీయ ధన బలం కలిగిన నాయకులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. పంపిణీ జాబితాలో బినామీ పేర్లు చోటు చేసుకున్నాయి. ఇక్కడ సాగు చేసుకుంటున్నటువంటి రైతులకు ఎకరాకు 20 సెంట్లు చొప్పున తిరిగి ఇచ్చే విధంగా గతంలో అధికారులు వాగ్దానం చేశారు. ఇదే అదునుగా భావించిన రాజకీయ ధనబలం కలిగిన కొంతమంది స్థానికులు రెవిన్యూ శాఖ అధికారులతో జతకట్టి జాబితా సిద్ధం చేసే సమయంలోనే బినామీలు,అనర్హులతో పాటు స్థానికంగా నివాసం లేని వారి పేర్లను సైతం జాబితాలో చోటు చేసుకొనుటకు అధికారులపై ఒత్తిడి తెచ్చినట్టు ఆరోపణ..... ఫలితంగా నిర్వాసితుల ముసుగులో ధన బలం కలిగిన వారు అధికారులకు ఆశచూపి అక్రమంగా భూములు ఆ చేశారని స్థానికులు ఆరోపించారు. విలువైన ప్రభుత్వ స్థలాలను అధికార యంత్రాంగం వీరి స్వలాభాల కోసం గుడి బడి మరియు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా అక్రమార్కులకు అప్పజెప్పడం సత్వర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇదే గ్రామంలో ఒకే కుటుంబంలో తండ్రి కుమారులు, అత్తా కోడలు ,అన్నదమ్ముల పేర్లు జాబితాలో చోటు చేసుకున్నట్టు బలంగా ఆరోపణలు ఉన్నాయి.భూ కబ్జాలకు చిరునామాగా నారాయణరెడ్డిపల్లి నిలిచిందని, రాజకీయ ధన,కండబలం కలిగిన వారి చేతుల్లో ఇక్కడ భూములు ఉన్నాయని పేదలకు సెంటు భూమి దక్కేలా లేదని వ్యవసాయ మరియు పేద కార్మిక సభ్యులు తెలియజేశారు. భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామ రైతులు కోరారు.నారాయణరెడ్డిపల్లి గ్రామ పొలంలో 297 సర్వే నెంబర్లు 376.81 ఎకరాలుగా ఉన్న ఈ పొలాన్ని గత ప్రభుత్వ అవసరాల నిమిత్తం జగనన్న కాలనీ కోసం సేకరించి ?7,000 ప్రజలకు ఇళ్లను రాయచోటి మున్సిపాలిటీ ప్రాంత నిరుపేదలకు పంచడం జరిగింది. అందులో కూడా ఎమ్మార్వో జారీ చేసి పట్టాలు లేకుండా హౌసింగ్ అవినీతి అధికారుల ప్రమేయంతో కనీసం వందల సంఖ్యలో ప్లాట్లు దొడ్డి దారిన (ఇన్ ఎలిజిబుల్ దారులకు)అక్రమ దారులకు అప్పచెప్పినట్టు భారీ అవినీతి ఆరోపణలో ఉన్నాయి. ఇక్కడ కనీసం 20 నుంచి 30% ఉద్యోగస్తులు మరియు బినామీల పేరుతో పట్టాలి ఇచ్చినట్టు గతంలో అనేక పత్రికల్లో కథనాలను చూశాము. జిల్లాలోని అతిపెద్ద లేఔట్ కావడంతో ఇక్కడ భూములకు గిరాకి పెరగడంతో కాలనీ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు 261 సర్వేనెంబర్ లో ప్రతి హరిజనవాడకు ఒక స్మశాన వాటిక పేరుతో ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాలలో ఉన్నటువంటి స్మశాన వాటిక మరియు 1972 ఎల్ పి యం సర్వే నెంబర్ 0.65 సెంట్లు స్మశాన వాటికలను, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఏకంగా ఊర్లే నిర్మించుకున్నట్టు సమాచారం,261ఈ సర్వే నెంబర్ పై గతంలో పనిచేసిన ఎమ్మార్వో మరియు ఆర్ ఐ సందర్శించి తన సిబ్బందితో నిలువరించే ప్రయత్నం చేసినా.... రాజకీయ ఒత్తిళ్లతో వీరికి అందాల్సిన పైసలు ముట్టడంతో సైలెంట్ అయిపోయారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే సర్వే (261)నంబర్ల కొంత భూమిని రియల్ ఎస్టేట్ దారులు ఫ్లాట్లకు విభజించి అమ్ముకుంటున్న వారిని బెదిరించి వారి నుంచి అసైన్మెంట్లో పట్టాలిస్తామని భారీ వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబ్జాదారులు మరియు లబ్ధి పొందిన అధికారులు ఏమో.....మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నట్టు..... కొనుగోలు చేసిన నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం.ఇదే గ్రామ పొలంలో జగనన్న కాలనీ లబ్ధిదారుల అవసర నిమిత్తం 1972 ఎల్పిఎం నెంబర్ లో 65 సెంట్ల భూమిని స్మశాన వాటిక కేటాయించగా సదరు భూమిలో స్థానికులు దౌర్జన్యంగా మామిడి మొక్కలు నాటినట్టు జగనన్న కాలనీవాసులు తెలిపారు. జగనన్న కాలనీ బ్లాక్ నెంబర్ 10 భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 20 సెంట్లు లెక్కన భూమిని కేటాయించడం జరిగింది. సదరు భూమిని స్థానిక ధనబలం,రాజకీయబలం కలిగిన కొంతమంది ఆ భూమిలో మొక్కలు నాటుకొని పట్టాదారులను భూమిలోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్నాడని పట్టాదారులు తెలియజేశారు. ఇలా ప్రతి సర్వే నెంబర్ పై ప్రభుత్వం దగ్గర పక్కా లెక్కలు ఉన్నప్పటికీ ధన దాహంతో వీరిమీద చర్యలకు ఉపక్రమించినట్టు సమాచారం.గతంలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన పట్టాలలోను అవినీతికి పాల్పడినట్టు రైతులు ఆరోపించారు. అవి వివరాలను పరిశీలించిన మొదటి విడత గా 100 మంది రైతులకు గాను 24 ఎకరాలను అసైన్మెంట్ చేశారని...రెండో విడతగా 50 మంది పైచిలుక రైతులకు 16 ఎకరాలు... మొత్తంగా 40ఎకరాలను అసైన్మెంట్ చేసి రైతులకు ఇచ్చినట్టు అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. నిజానికి ఇక్కడ అంత సాగు భూమి లేదని స్థానికుల సమాచారం.ఇందులోనూ గతంలో పనిచేసిన ఎమ్మార్వో గారు స్థానికంగా పనిచేస్తున్న వీఆర్వోలను కాదని ఇన్చార్జిలు నియమించుకొని భారీగా వసూలు చేసినట్టు ధన బలం చూపిన వారికి ధనికులకు ఎక్కువ మొత్తంలో 20 నుంచి 1 ఎకరా వరకు పెద్ద మొత్తంలో భూమిని ధారధక్తం చేశారని కార్మికులు పేదలకు ఐదు నుంచి పది సెంట్లు లోపు రైతులకు కేటాయించారని పేదరైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.... 370 ఎకరాలు పైచిలుకు ఉన్న ఈ ప్రభుత్వ భూమి పూర్వం నుంచి తిరుమల రాయుడు గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవుడు భూమిక స్థానికులు భావించేవారు. ప్రస్తుతం ఈ భూమి 80% కొండ ప్రాంతం సంబంధించినది. అలాంటి ప్రాంతంలో అసైన్మెంట్ పేరుతో స్థానికులకు కాకుండా స్థానికేతర్లకు భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని పట్టాలు అప్ప చెప్పారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయ అండలతో జరుగుతున్న వీటిపై సమగ్ర విచారణ జరిపి...ఏ రాజకీయ పార్టీలో ఉన్నా వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మా దగ్గర రెడ్ బుక్కు ఉంది ఎవరిని వదలము అందరిపై చర్యలు తీసుకుంటామని చెప్పడమే తప్పితే ఆచరణలో అసలు ఆ రెడ్ బుక్కులో పేజీలు మిగిలి ఉన్నాయా..! చినిగిపోయాయా..! లేక మర్చిపోయారా...! అనే అనుమానాలు స్థానిక ప్రజానీకానికి తలెత్తుతున్నాయని రెడ్డబుక్కుల్లో పేజీలు మార్చవద్దు.... చించవద్దు... పేదలకు న్యాయం జరిగే విధంగా ఏ రాజకీయ పార్టీ నాయకులు ఉన్నా అనుబంధాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నా వారిపై సమగ్ర విచార జరిపి బినామీలు మరియు అన్యాక్రాంతంగా పట్టాలు పొందిన రాజకీయ, ఉద్యోగుల అసైన్మెంట్ పట్టాలను రద్దుపరిచి స్థానిక పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూములు త్వరగా కొలిపించి అన్యాక్రాంతమైన ఆక్రమణదారుల నుంచి మా భూములను మాకు అప్పజెప్పాలని స్థానిక పేద రైతులు కోరుచున్నారు.

వివరణ

ప్రస్తుత సంబేపల్లి తాసిల్దార్ వెంకటేశ్వర్లు వివరణ అడగగా కబ్జా చేసిన 261 సర్వేనెంబర్ మరియు 1972 ఎల్పిఎం స్మశాన వాటిక లను మరియు కుంటలను ఆక్రమణ నుంచి తక్షణం తొలగించి రక్షిస్తామని హామి ఇచ్చారు.

## అఖిలభారత సహకార వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన... జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి...



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 13: జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు"వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో "71వ అఖిలభారత సహకార వారోత్సవాలు" నవంబర్ 14 నుండి 20 వ తారీకు వరకు నిర్వహించుకుంటున్నామన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. నవంబర్ 14 న సహకార మంత్రిత్వ శాఖ యొక్క కొత్త కార్యక్రమాల ద్వారా ఉద్యమమును బలోపేతం చేయు కార్యక్రమాలు, 15 న సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత సుపరిపాలన కార్యక్రమాలు, 16 న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర కార్యక్రమాలు, 17 న సహకార సంస్థలు వ్యాపార ప్రయోజత సంస్థలుగా రూపాంతరం కార్యక్రమాలు, 18 న సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించుట కార్యక్రమాలు, 19 న మహిళలు, యువత బలహీన వర్గాల కొరకు సహకార సంఘాలు కార్యక్రమాలు, 20 న సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో మెరుగైన ప్రపంచన్ని నిర్మాణములో సహకార సంఘాల పాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సంసోన్ జిల్లా సహకార అధికారి, కాటసాని తిరుపాల్ రెడ్డి,, జిల్లా సహకార ఆడిట్ అధికారి, మరకా రవికుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి వారి కార్యాలయం వారు, గోగుల శ్రీనివాసులు, సహకార విద్యా అదికారి, బాపట్ల జిల్లా సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖాళీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉంది: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 13: ల్యాండ్ బ్యాంక్ కొరకు భూమిని గుర్తించి తహసిల్దార్లు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ల్యాండ్ బ్యాంక్, స్మశాన భూముల సమస్య, ఎస్టీలకు ఆధార్ నమోదు ప్రక్రియపై రెవెన్యూ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఖాళీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ భూములను అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకోసం ఖాళీ భూములను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా పెట్రోల్ బంకు లు వంటివి రెవెన్యూ ఆధీనంలోనే ఉండేలా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఆదాయ వనరులు పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 203.63 ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్నట్లు ఆర్డీవో పి గ్లోరియా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో 98 ఎకరాలు ఉండగా, చీరాల రెవిన్యూ డివిజన్ పరిధిలో 90.38 ఎకరాల భూమి ఉందని ప్రాథమికంగా నివేదిక అందించారు. పది రోజుల్లో పూర్తి వివరాలను ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఖాళీ భూములు లేవని చెప్పిన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తామన్నారు. ఆ సమయంలో ఖాళీ భూములు కనిపిస్తే సంబంధిత మండలాల్లోని రెవెన్యూ అధికారుల నిర్లిప్తపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. సర్వే జాగ్రత్తగా చేయాలన్నారు. ఆధార్ కార్డులులేని ఎస్టీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన ఆధార్ కార్డులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2,506 మంది ఎస్టీలు ఆధార్ కార్డులు లేనట్లు గుర్తించామన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా అందులో 1,311 మందికి ఆధార్ కార్డుల కొరకు నమోదు ప్రక్రియ చేపట్టామన్నారు. చీరాలలో 418 మందికి, బాపట్లలో 323 మందికి, రేపల్లెలో 570 మందికి నమోదు పూర్తయిందన్నారు. 255 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. ఆధార్ కార్డుల సర్వే ప్రక్రియ పూర్తయిన తదుపరి మండలానికి మూడు ఎస్టీ కుటుంబాలను దత్తతు తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వర్తింప చేయాలన్నారు. అమలులో ఉన్న పథకాలను వారికి చేరేలా ప్రతి మండల తహసిల్దార్ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి విపత్తు సమయంలో మడ అడవులు సంరక్షణగానూ, సముద్రపు అలల దాటి నుంచి కాపాడుతాయని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతాలలో మడ అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆ మొక్కలు పెరిగే ప్రాంతాలను జాగ్రత్తగా సంరక్షించాలన్నారు. స్మశాన వాటికకు అవసరమైన భూములు గుర్తించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు స్మశాన భూములు లేవనే ఫిర్యాదులు రాకుండా భూమి కేటాయించాలన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 20వ తేదీలోగా ముగుస్తుందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. అప్పటిలోగా వచ్చిన దరఖాస్తుల విచారణ సత్వరమే పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం మండలాలలో ఓటర్ దరఖాస్తుల విచారణ జాప్యం జరగడంపై ఆరా తీశారు. జిల్లాలోని ఇసుక, బుసక, గ్రావెల్ ని ఎస్కవేషన్ యంత్రాలతో తవ్వకాలకి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఇసుక తవ్వకాలకు ఎద్దుల బండి, ట్రాక్టర్లకు మాత్రమే అనుమతులు ఇచ్చామన్నారు. ఉచిత ఇసుక విధానంపై ఆరోపణలు వచ్చిన, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, మండలాల నుంచి తహసిల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం కష్టపడిన వారికి తెలుగుదేశం ఎప్పుడు మంచి స్థానం కల్పిస్తుంది: డా. చప్పిడి


కాకినాడరూరల్ :)కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న విడుదల చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజక వర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వ రరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల ఆయన సన్నిహితులు అభిమానులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటినుంచి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ఎన్నడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర
అద్యక్షులు పల్లా శ్రీనివా సరావు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం నియోజ కవర్గం శాసనసభ్యులు చినరాజప్ప, జిల్లా అధ్యక్షులు జ్యోతులనవీన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ సిటీ నియోజకవర్గం శాసనసభ్యులు వనమాడి కొండబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# హోండా విద్యుత్ స్కూటర్ వచ్చేస్తోంది..

న్యూఢిల్లీ : ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా విద్యుత్ వాహన రంగంలోకి ఎంట్రీ ఇవ్వబోతోంది. త్వరలో ఓ విద్యుత్ స్కూటర్‌ను లాంచ్ చేయబోతున్నట్లు పేర్కొం టూ తాజాగా ఓ టీజర్‌ను విడుదల చేసింది.తన పాపులర్ మోడల్ యాక్టివానే విద్యుత్ స్కూటర్ రూపంలో తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీ విడుదల చేసిన టీజర్‌ను చూస్తే యాక్టివా లుక్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. లుక్ పరంగా పెద్దగా మార్పులేవీ లేకుండానే ఈవీ రూపంలో తీసుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఓలా ఎలక్ట్రిక్, ఏథర్ వంటి అంకుర సంస్థలు విద్యుత్ స్కూటర్ల విభాగంలో దూసుకెళ్త న్నాయి. మరోవైపు బజాజ్, టీవీఎస్ వంటి సంప్రదాయ ఆటోమొబైల్ సంస్థలూ చేతక్, ఐక్యూబ్ మోడళ్లతో మెరుగైన విక్రయాలు నమోదు చేస్తున్నాయి. కాస్త ఆలస్యంగానైనా హీరో మోటోకార్ప్ సంస్థ విడా పేరిట విద్యుత్ స్కూటర్‌ను తీసుకొచ్చి ంది. ఈ క్రమంలో హోండా నుంచి కూడా త్వరలోనే విద్యుత్ స్కూటర్‌ను తీసుకురాబోతోందంటూ కొన్ని నెలలుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కంపెనీ నుంచి ఈ ప్రకటన వెలువడింది. త్వరలోనే మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. హోండా ఎంట్రీతో విద్యుత్ ద్విచక్ర వాహన రంగంలో పోటీ తీవ్రం కానుంది. మరి ఎంత ధరలో తెస్తారు? రేంజ్ ఎంత ఉండబోతోంది? వంటి వివరాలు తెలియాలంటే మరికొన్నాళ్లు వేచి చూడాల్సిందే!




# ప్రపంచానికి బుల్లెట్ రైలు పరిచయం చేసిన జపాన్..
## మరో ఘనత.. ఈసారి ఏం సాధించిందంటే..



అమరావతి : ప్రపంచానికి అవసరమయ్యే సాంకేతిక పరికరాలలో 1/3 వంతు జపాన్లో తయారవుతున్నాయంటే అక్కడ సాంకేతిక రంగం ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు.సైన్స్ అండ్ టెక్నాలజీ లో మాత్రమే కాకుండా అన్ని విభాగాలలో జపాన్ ముందు వరుసలో ఉంది. అందువల్లే విస్తీర్ణంలో చిన్నదైనప్పటికీ ఆర్థికాభివృద్ధిలో పెద్ద దేశాల కంటే జపాన్ ముందు వరసలో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో కొత్త కొత్త ప్రయోగాలు చేసే జపాన్.. ప్రపంచానికి బుల్లెట్ రైలు ను పరిచయం చేసింది. ప్రపంచంలో మిగతా దేశాలు ఆవిష్కరణను అందుకోక ముందే.. ఇప్పుడు మరో అద్భుతానికి శ్రీకారం చుట్టింది. జపాన్ రాజధాని టోక్యో నుంచి ఒసాకా వరకు ఏకంగా 515 కిలోమీటర్ల దూరంలో సరికొత్తగా సరుకు రవాణా వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. దీని కోసం ఏకంగా ఆటోమేటెడ్ కార్గో ట్రాన్స్పోర్ట్ కారిడార్ (కన్వర్ బెల్ట్ రోడ్డు) నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే ఇటువంటి వ్యవస్థను ఇంతవరకు ఏ దేశం కూడా నిర్మించలేదు. సాంకేతికంగా ఈ స్థాయిలో అభివృద్ధి చేయలేదు. అందువల్లే దీని గురించి జపాన్ దేశం గొప్పగా చెప్పుకుంటున్నది. గ్లోబల్ వీడియోస్ ఐటమ్ దీనిని అధునాతనమైన ఆవిష్కరణగా చెబుతోంది.


**అద్భుతాల పుట్ట**

జపాన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ కారిడార్ అద్భుతంగా ఉంటుందట. దీనిని "ఆటో ఫ్లో రోడ్డు" అని పిలుస్తున్నారు. ప్రతిరోజు 25వేల మంది ట్రక్ డ్రైవర్లు చేసే పని ఈ కారిడార్ చేస్తుందని జపాన్ అధికారులు చెబుతున్నారు. జపాన్ దేశంలో ట్రక్ డ్రైవర్ల కొరత విపరీతంగా ఉంది. భవిష్యత్తులో ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. అందువల్లే జపాన్ ఈ కారిడార్ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఇది నిర్మాణ దశలో ఉంది. 2027 లేదా 28 సంవత్సరానికి ప్రాథమిక స్థాయిలో అందుబాటులోకి వస్తుంది. 2030 తర్వాత ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. " ఇది గొప్ప ఆవిష్కరణ. సరుకు రవాణాను మరింత వేగవంతం చేయడం కోసమే దీనిని ఏర్పాటు చేస్తున్నాం. 24 గంటల పాటు ఇందులో సరుగు రవాణా జరుగుతుంటుంది. ఇది పూర్తిగా మానవ రహిత రవాణా వ్యవస్థ. దీనివల్ల సరికొత్త మార్పులు చోటు చేసుకుంటాయని" జపాన్ చెబుతోంది.

**ఇది ఎలా పనిచేస్తుందంటే..**

ఈ కారిడార్ లో ఆటో ఫ్లో రోడ్డు ఉంటుంది. దీనిపై వేరువేరైనా మూడు మార్గాలు ఉంటాయి. కార్గో ప్యాలెట్స్(సరు కును మోసుకెళ్లే డ్రైవర్ రహిత వాహనాలు,) వీటిపై పరుగులు పెడతాయి. కార్గో ప్యాలెట్స్ ను రోబోటిక్స్ సహాయంతో నియం త్రిస్తారు. నిర్దేశిత ప్రాంతం రాగానే కార్గో ప్యాలెన్ నుంచి సరు కును పై భాగంలో ఉన్న రోబోటిక్స్ కింద పడేస్తాయి. ఇదే సమయంలో అన్లోడింగ్ లిప్త పాటు కాలంలో జరిగిపోతుంది.. ఈ ప్రక్రియలో సరుకుకు ఏమాత్రం నష్టం వాటిల్లదు.

# పూర్వ స్థితికి సీఆర్డీఏ పరిధి



అమరావతి: రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) పూర్వ ప్రాంతాన్ని ప్రభుత్వం పునరుద్ధరించింది. బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వైకాపా ప్రభుత్వం విడదీసిన పలు ప్రాంతాలను తిరిగి సీఆర్డీఏలో విలీనం చేస్తూ పురపాలక శాఖ మంగళవారం జీవో విడుదల చేసింది. దీంతో సీఆర్డీఏ విస్తీర్ణం 6,993.24 చదరపు కి.మీ నుంచి 8,352.69 చ.కి.మీకు పెరిగింది. ఇప్పటికే దీనిపై ఆగస్టు 2న సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన అథార్టీ సమావేశంలో తీర్మానానికి ఆమోదం తెలిపారు.ఇటీవల మంత్రివర్గ సమావేశంలోనూ ఆమోదముద్ర వేయడంతో తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. తిరిగి సీఆర్డీఏలో విలీనం కావడంతో ఈ ప్రాంతాల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా హయాంలో రాజధాని అమరావతిపై కక్షతో సీఆర్డీఏ విస్తీర్ణాన్ని కుదించారు. సీఆర్డీఏ నుంచి తీసి బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గాన్ని బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో కలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి, పెదకూరపాడు, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోని ప్రాంతాలను విడదీసి పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో విలీనం చేశారు. తాజా ఉత్తర్వుతో రాజధాని ప్రాంతం పునరుద్ధరించినట్లు అయింది.

**పడా, బుడా నుంచి తిరిగి సీఆర్డీఏలోకి..**

గతంలో సీఆర్డీఏ పరిధిలో ఉన్న సత్తెనపల్లి పురపాలిక (21.88 చ కి.మీ)తో పాటు సత్తెనపల్లి మండలం, పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు, అచ్చంపేట మండలాలు, చిలకలూరిపేట నియోజకవర్గంలోని యడ్లపాడు మండలాలను జగన్ ప్రభుత్వం విడదీసింది. నర్సరావుపేట కేంద్రంగా పడా (పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేసి అందులో విలీనం చేసింది. ఈ ప్రాంతాలను తిరిగి సీఆర్డీఏలో కలిపారు.సత్తెనపల్లి మున్సిపాలిటీతో పాటు గ్రామీణ మండలం, పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు, అచ్చంపేట, యడ్లపాడు మండలాల్లోని 92 గ్రామాల పరిధిలోని మొత్తం 1,069.55 చదరపు కిలోమీటర్ల మేర విస్తీర్ణం రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థలో కలిసింది. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలను 562.41 చ కి.మీ విస్తీర్ణాన్ని సీఆర్డీఏ నుంచి విడగొట్టి బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (బుడా) లో విలీనం చేశారు. చుండూరు, అమృతలూరు, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాలను బుడాలో కలిపారు. వీటి పరిధిలోని 62 గ్రామాలు సీఆర్డీఏలో విలీనమయ్యాయి.

**విలీనంతో మహర్దశ**

పల్నాడు, వేమూరు ప్రాంతాలు విలీనం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు పడే అవకాశాలు ఉన్నాయి. ఓఆర్ఆర్, ఐఆర్ఆర్, తదితర కీలక ప్రాజెక్టులు వాస్తవరూపం దాల్చితే అలైన్‌మెంట్‌లో ఇబ్బందులు తప్పుతాయి. భూముల సేకరణకు వెసులుబాటు ఉంటుంది.

# శ్రీలంక చేసే బడ్జెట్-సూపర్ సిక్స్ తప్పించుకోవడానికే- వైఎస్ జగన్ ఫైర్..

(మొదటి పేజీ తరువాయి)

ఆరు నెలల తర్వాత పూర్తి బడ్జెట్ పెట్టలేక ఓటాన్ బడ్జెట్ పెట్టి తప్పించుకున్నారని విమర్శించారు. నటనలో చంద్రబాబు మామ ఎన్టీఆర్ ను మించిపోయారన్నారు.గతంలో వైసీపీ ప్రభుత్వం 14 లక్షల కోట్లు అప్పు చేసిందని వీరంతా విమర్శలు చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక దాన్ని నిరూపించలేక తేలిపోతున్నారని జగన్ విమర్శించారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వానికి అప్పు పుట్టకూడదనే అలాంటి విమర్శలు చేశారన్నారు. తమ ప్రభుత్వం దిగిపోయే నాటికి ప్రభుత్వ అప్పులు నాలుగున్నర లక్షల కోట్లని, గ్యారంటీ ఇచ్చినవి మరో లక్షన్నర కోట్లన్నారు. మొత్తం చూసినా 6 లక్షల కోట్లని ఇప్పుడు బడ్జెట్ లోనే చూపించారన్నారు. అప్పట్లో 14 లక్షలని చెప్పి ఇప్పుడు 6 లక్షలే అని చూపించారన్నారు. దీన్ని బట్టి ఎవరి పాలనలో రాష్ట్రం శ్రీలంక అయిందో చెప్పాలన్నారు.వాస్తవాలు ఇలా ఉన్నా చంద్రబాబు అబద్దాలు మాత్రం ఆగడం లేదని జగన్ ఆక్షేపించారు. చెల్లించాల్సిన బిల్లులున్నాయి, కాయిలున్నాయంటూ చంద్రబాబు ఈ ప్రభుత్వంలో మాత్రమే ఉన్నట్లు చెప్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రభుత్వంలో, ప్రతీ సంవత్సరంలో బిల్లులు అప్ లోడ్ అవుతాయని, వాటిలో పెండింగ్ ఉంటాయన్నారు. తాను దిగిపోతూ తమకు ఎన్ని వేల కోట్ల బిల్లులు బకాయిపెట్టి పోయారో జగన్ గణాంకాలతో సహా వివరించారు. అందులో డిస్కంల బకాయిలే 21541 కోట్లు ఉన్నాయన్నారు.

# జడ్జిలా వ్యవహరించి స్థిరాస్తుల కూల్చివేత తగదు
## బుల్డోజర్ న్యాయంపై సుప్రీం తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేస్తామని కోర్టు స్పష్టం చేసింది."కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. రాష్ట్రాల ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలి" అని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది .అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపునిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు.

# వైసీపీకి రాజీవ్ కృష్ణ గుడ్ బై



అమరావతి : వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్య సలహాదారులలో ఒకరిగా ఎప్పుడూ క్యాంపు ఆఫీసులోనే కనిపించిన రాజీవ్ కృష్ణ వైసీపీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. ఆయన కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు అల్లుడు.గోదావరి జిల్లాలలో అత్యంత ప్రభావిత కుటుంబం అయిన ఆంధ్రాసుగర్స్ కుటుం బానికి చెందిన వారు. మాజీ మంత్రి వనిత వీరి కుటుంబం అండతోనే రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పుడు రాజీవ్ కృష్ణ వైసీపీకి దండం పెట్టేస్తున్నారు.రాజీవ్ కృష్ణ జగన్ వ్యతిరేకించే సామాజికవర్గానికి చెందినవారు. కానీ కోవూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు చంద్రబాబుతో వ్యతిరేకించడంతో ఆయనను జగన్ దగ్గరకు తీసుకున్నారు . పార్టీకి పనికి వస్తారని అయన అల్లుడు అయిన కృష్ణబాబుకు పదవి ఇచ్చారు. సలాహాదారుగా పెట్టుకున్నారు. అయితే కులం కారణంగా ఆయనను ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచుతూ వచ్చారు. ఫలితంగా ఆయన కూడా చిరాకుపడిపోయారు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు కులంపై కొంత మంది వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ కులద్వేషంతోనే పాతాళంలోకి పడిపోయారని ఇంకా తీరు మార్చుకోరా అని ప్రశ్నించారు.తర్వాత ఈవీఎంల విషయంలోనూ అనవసర వ్యాఖ్యలు చేస్తూండటంతో కౌంటర్లు ఇచ్చారు. ఆ తర్వాత వైసీపీ ఆఫీసు వైపు వెళ్లలేదు. వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. ఆయన నారా లోకేష్‌తో చర్చలు జరిపారని టీడీపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ఇటీవల కృష్ణబాబు చనిపోయినప్పుడు కూడా టీడీపీ నేతలే ఎక్కువగా పరామర్శించారు. వైసీపీ నేతలు పట్టించుకోలేదు . దీంతో ఇక రాజీవ్ కృష్ణ తమ పార్టీకి లేరని.. అవసరం లేదని వైసీపీ ఫిక్సయిపోయింది. ఆ సామాజికవర్గానికి చెందిన వారు వైసీపీలో ఉంటే బానిసల్లా బతకాల్సిందేననిశా% రాజీవ్ కృష్ణ వ్యవహారం స్పష్టం చేసిందంటున్నారు.

# వయనాడ్ ప్రజలు ఓ ఛాన్స్ ఇస్తారని భావిస్తున్నా: ప్రియాంకా గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలో ప్రజలు తనకు ఓ అవకాశం ఇస్తారని ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. వారు తనపై చూపించిన ప్రేమను తిరిగి ఇవ్వాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కేరళలోని వక్ఫ్ చట్టం, కొండ చరియలు విరిగిపడిన వయనాడ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సహాయం అందకపోవడం వంటి విష యాల గురించి విలేకరులు ప్రశ్నించగా.. ఇవాళ ఎలాంటి వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదల్చుకో లేదంటూ ఆమె సమాధానమి చ్చారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ నియోజకవర్గం తోపాటు యూపీలోని రాయ్‌బరేలీ లోనూ రాహుల్ గెలుపొందడంతో వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానం నుంచి బరిలోకి దిగిన ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ప్రియాంక వయనాడ్‌లో పార్టీ తరఫున విస్తృత ప్రచారం నిర్వహించి.. కీలకపాత్ర పోషించారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతో పాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నేడు జరుగుతుండగా.. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# అవును నేనే పట్టించా.. సొంత కార్యకర్త అరెస్టుపై అంబటి షాకింగ్..

(మొదటి పేజీ తరువాయి)

చోట్ల కేసులు నమోదు చేసి అరెస్టులు కూడా చేస్తున్నారు.వీటిపై వైసీపీ ఇప్పటికే భగ్గుమంటోంది. ఇప్పటికే మాజీ సీఎం వైఎస్ జగన్ తో పాటు ఇతర వైసీపీ నేతలు కూడా దీనిపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. అలాంటి సమయంలో వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇవాళ సొంత పార్టీకి షాకిచ్చారు.పల్నాడు జిల్లా నకరికల్లులో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త రాజశేఖర్ రెడ్డిని నూజివీడు పోలీసులు ఇవాళ అరెస్టు చేశారు. అయితే ఆయన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంట్లో ఉండగా అరెస్టు చేశారు. దీనిపై అంబటి స్పందిస్తూ తానే స్వయంగా ఆయన్ను పోలీసులకు అప్పగించానని చెప్పారు. దీంతో అంబటి వ్యాఖ్యలు ఇప్పుడు సొంత పార్టీకే షాక్ గా మారాయి. సోషల్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి కోసం నాలుగు రోజులుగా పోలీసులు వెతుకుతున్నారని అంబటి తెలిపారు.చట్ట ప్రకారం ఏ స్టేషన్లో కేసు నమోదు చేశారో చూపి ంచి తీసుకు వెళ్లమని తానే చెప్పానని అంబటి వెల్లడించారు. ఉదయం 10:30 నిమిషాలకు నా ఆఫీసు కి వచ్చి పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువె ళ్లారని తెలిపారు.పోలీసులు కొన్ని చోట్ల రౌడీలుగా మారి వైసీపీ కార్యకర్తలను కొడుతున్నారని అంబటి ఆరోపించారు. సీతారామా ంనేయులు అనే వ్యక్తి ఈ నెల 9వ తేదీన వైసీపీ కార్యకర్త పై పోలీసులకు ఫిర్యాదు చేశాడని, హోంమంత్రి అనితపై అసభ్యక రంగా పోస్ట్ లు పెట్టాడని కేసు పెట్టారని వెల్లడిం చారు.టీడీపీకి చెందిన నాయకుడు సీతారామ ంజనేయులు వైసీపీ కార్యకర్త పై ఫిర్యాదు చేశాడని, అదే వైసీపీ నాయకులపై అసభ్యకరంగా పోస్ట్ లు పెట్టిన వారి పై చర్యలు లేవని అంబటి రాంబాబు విమర్శిం చారు. తనపై తన కుటుంబ సభ్యుల పై అసభ్య పద జాలంతో పోస్ట్ లు పెట్టారని గుర్తుచేశా రు. టీడీపీ కి చెందిన సోషల్ మీడియా కార్యకర్తల ను ఎందుకు అరెస్ట్ చేయరని ప్రశ్నిం చారు. కూటమి ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదన్నారు

# అసభ్యకర పోస్టులు.. వారిపై కేసులు పెడితే తప్పేంటి?: హైకోర్టు

**అమరావతిలోనే హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్: ఏపీ ప్రభుత్వం**

హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్‌ను అమరావతిలోనే ఉంచుతా మని, అందుకు వీలుగా చట్టసవరణ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయ వాది హైకోర్టుకు తెలిపారు.తదుపరి విచారణను హైకోర్టు మూడు నెలలకు వాయిదా వేసింది. హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై మద్దిపాటి శైలజ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది నర్రా శ్రీనివాసరావు వాదనలు వినిపించారు.


రాయల్ జర్నలిజం
దృశ్యాశ్రవ్య దినపత్రిక ROYAL JOURNALISM

# విజయవాడ టీడీపీకి షాకిచ్చిన జనసేన-కార్పొరేషన్‌లో గ్రాండ్ ఎంట్రీ..!

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, రాష్ట్రస్ధాయిలో టీడీపీతో కలిసి అధికారం పంచుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో క్షేత్రస్ధాయిలో బలపడేందుకు ప్రయత్నిస్తున్న జనసేన పార్టీ కీలక అడుగు వేసింది.ఇప్పటివరకూ తమకు బలమున్న గోదావరి జిల్లాల్లోనో, లేక విశాఖ వంటి జిల్లాల్లోనో స్థానిక సంస్థల ఎన్నికల్ని గెల్చుకోవడం లేదా చేరికలను ప్రోత్సహించడం చేస్తున్న జనసేన తొలిసారి విజయవాడ కార్పొరేషన్ లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో వైసీపీకి చెందిన నలుగురు కార్పొరేటర్లు తొలిసారి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటివరకూ విజయవాడ కార్పొరేషన్ లో జనసేన పార్టీకి ప్రాతినిధ్యం లేదు. తొలిసారి వైసీపీ కార్పొరేటర్లు జనసేన పార్టీలో చేరారు. వీరిలో 16వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మిడిశెట్టి రాధిక, 38వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీరావు, 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి, 51వ డివిజన్ కార్పొరేటర్ మరిపిల్ల రాజేష్ ఉన్నారు. ఇక్కడ మరో ట్విస్ట్ ఉంది.తాజాగా జనసేన పార్టీలో చేరిన నలుగురు కార్పొరేటర్లలో ముగ్గురు గతంలో టీడీపీలో చేరిన వారు ఉన్నారు. వారు ఇప్పుడు టీడీపీని కాదని జనసేన పార్టీలో చేరారు. వీరిలో ఆదిలక్ష్మి, రాజేష్, అప్పాజీరావు ఉన్నారు. వీరు కాకుండా ఉమ్మిడిశెట్టి రాధిక నేరుగా వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చారు. ఈ నలుగురు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. దీంతో విజయవాడ కార్పొరేషన్ లో జనసేన బలం నలుగురు కార్పొరేటర్లకు చేరింది.వాస్తవానికి 64 కార్పొరేటర్ల వీఎంసీలో గత ఎన్నికల్లో టీడీపీ నుంచి 14, వైసీపీ నుంచి 49 మంది, సీపీఎం నుంచి ఒకరు గెలిచారు. వీరిలో వైసీపీ నుంచి ముగ్గురు టీడీపీలోకి, ఒకరు బీజేపీలో చేరారు. ఇప్పుడు వీరిలో ముగ్గురు జనసేనలో చేరారు. దీంతో వైసీపీ బలం 45కు పడిపోయింది. అయినా కార్పొరేషన్ లో వైసీపీ మెజార్టీ కొనసాగుతోంది.



# కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు బిగ్ టాస్క్..!



అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలకు కీలక దిశా నిర్దేశం చేసారు. ఎమ్మెల్యేలు వివాదాలకు దూరంగా ఉండాలని నిర్దేశించారు. ఇసుక, మద్యం వ్యవహారాల్లో తల దూర్చితే సహించేది లేదని హెచ్చరిక చేసారు.అదే సమయంలో ఎమ్మెల్యేలు కోరిన కొన్ని అంశాల పైన సానుకూలంగా స్పందించారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే రకమైన ఫలితాలు రావాలని .. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని స్పష్టం చేసారు.

**జోక్యం చేసుకోవద్దు** :మూడు పార్టీల ఎమ్మెల్యేలతో చంద్రబాబు, పవన్ సమావేశం అయ్యారు. ఎమ్మెల్యేల పని తీరు పైన ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు స్వాగతించరని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరూ గతంలో వైసీపీ ఎమ్మెల్యేల లాగా చేయవద్దని నిర్దేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో దెబ్బతిన్న వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ముందుకెళుతోందని వివరించారు. పాలనలో ఇంకా వేగం పెంచాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.ఇసుక, మద్యం జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలకు చంద్రబాబు స్పష్టం చేసారు.

**భాగస్వాములు కావాలి** : సభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేకపోయినా తమ బాధ్యత కూటమి ఎమ్మెల్యేలు మరిచిపోవద్దని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయ డంతోపాటు అభివృద్ధిని కూడా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. సంపద పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అమలు చేయవచ్చని వివరించారు. ఎస్సీ వర్గీకరణపై జిల్లా వారీగా ఏబీసీ కేటగిరీలు పెట్టి జిల్లా, జోన్, స్టేట్ వారీగా కమిటీలు వేసి అమలు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు ప్రభుత్వ పాలసీ విధానాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

**తిరుమల దర్శన కోటా పెంపు** : ఈ సమావేశంలో చంద్రబాబు కొన్ని కీలక అంశాలను వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి.. వాటికి ఎమ్మెల్యేలే దానికి చైర్మన్లుగా ఉంటారని చెప్పారు. అక్కడ పరిశ్రమలు పెట్టించే బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. ఇసుక పాలసీని అందరూ చదివి అర్థం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యేలకు టీటీడీ దర్శన కోటా పెంచాలని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు సమావేశంలో సూచించారు. వెంటనే స్పందించిన మంత్రి మంత్రి లోకేశ్ ఈ నెల 18న జరిగే టీటీడీ బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం ఉంటుందని వెల్లడించారు. భూసర్వేలో తలెత్తుతున్న సమస్యలను కొందరు ప్రస్తావించారు. వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీకి భారీ హెచ్చరిక

అమరావతి : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దక్షిణ కోస్తాంధ్రకు, ఉత్తర తమిళనాడు మధ్య ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది.బుధవారం ఏపీలోని చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, బాటప్ల ప్రకారం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. లోతట్టు ప్రాంతల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు.



**పంటపొలాల నుంచి నీరు బయటకు పోయే ఏర్పాట్లు చేసుకోవాలి**

అల్పపీడన ప్రభావంతో కడప, శ్రీసత్యసాయి, అనంతపురం, గుంటూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది రబీ సీజన్ కావడంతో రైతులు విత్తనాలు వేస్తున్నారు. దీనికితోడు వరికోతలు కూడా ఉన్నాయి. ఇప్పుడు భారీ వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతామని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పంటకు బీమా చేయించుకోవాలని ప్రభుత్వం ఎప్పటినుంచో సూచిస్తోంది. పంట పొలాల నుంచి వర్షపునీరు బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఉద్యానపంటలు సాగుచేస్తున్నవారు చెట్లు పడిపోకుండా వాటికి మద్దతుగా పరికరాలను ఉపయోగించాలన్నారు. ఈ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచిస్తున్నారు.

**నెల్లూరు, చిత్తూరులో వానలు**

ధాన్యాన్ని పండించిన రైతులు తమ పంటలను రోడ్డుపక్కన ఆరబెడుతున్నారు. ఇటువంటి సమయంలో వర్షాలు పడితే ఎలా అని వారంతా ఆందోళన చెందుతున్నారు. అవకాశం ఉన్నంతమేరకు ధాన్యాన్ని అమ్మేయడానికే అన్నదాతలు మొగ్గుచూపుతున్నారు. కాలంకాని కాలంలో తుపాన్లు వస్తే తీవ్రంగా నష్టపోతామని, అలా కాకుండా తక్కువకైనా పంటను అమ్మేయడమే మంచిదనే నిర్ణయానికి వారు వచ్చారు. ఈ ఏడాది అల్పపీడనాలు వరుసగా ఏర్పడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కోస్తాలో అధిక వర్షపాతం నమోదవగా, రాయలసీమ జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. నిన్న ప్రకాశం జిల్లాలో భారీ వర్షాలు కురవగా, బుధవారం నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో వానలు పడుతున్నాయి.

# అక్కడ గెలిస్తే జార్ఖండ్ బీజేపీదే..! ఎందుకో తెలుసా ?



న్యూఢిల్లీ : జార్ఖండ్ లో ఇవాళ తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. 81 సీట్లున్న రాష్ట్ర అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో ఇవాళ జరుగుతున్న తొలి దశలో భాగంగా 43 సీట్లకు పోలింగ్ జరుగుతోంది.అందులోనూ ఓ 14 సీట్లు చాలా కీలకంగా మారిపోయాయి. ఇవన్నీ రాష్ట్రంలోని సహజవనరులు అధికంగా ఉన్న గిరిజనుల అడ్డా కొల్హాన్ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇప్పుడు వీటిని గెలిస్తే జార్ఖండ్ గెలిచినట్లే అన్న భావన బీజేపీలో కనిపిస్తోంది.జార్ఖండ్ లో రెండు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నా కొల్హాన్ ప్రాంతంలో ఇండియా కూటమికి ఉన్న పట్టును ఛేదించగలిగితేనే బీజేపీ గెలుపు అవకాశాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి 14 సీట్లలో జేఎంఎం 11 సీట్లు, కాంగ్రెస్ రెండు సీట్లలో గెలిచింది. మరో స్థానంలో స్వతంత్ర అభ్యర్థి సరయూరాజ్ బీజేపీ ఆశలకు గండికొడుతూ ఆ పార్టీ అప్పటి సీఎం రఘుబర్ దాస్ ను ఓడించారు. దీంతో బీజేపీకి చావుదెబ్బ తగిలింది. కొల్హాన్, పశ్చిమ సింగ్‌భూమ్, సరైకేలా ఖర్సవాన్, తూర్పు సింగ్‌భమ్‌లతో కూడిన ప్రాంతంలో మొత్తం 14 అసెంబ్లీ స్థానాలున్నాయి.చూడటానికి 14 సీట్లే అయినా కొల్హాన్ ప్రాంతంలో ఆధిపత్యం చెలాయించే వారిదే రాష్ట్రం అన్నట్లుగా జార్ఖండ్ రాజకీయాలు మారిపోయాయి. దీనికి కారణం ఇక్కడ పెద్ద ఎత్తున ఉన్న గిరిజన జనాభా ప్రభావమే. ఇక్కడి గిరిజనులు వేసే ఓట్ల ప్రభావం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలపైనా ఉంటుంది. గతంలో జేఎంఎంలో ఉండి సీఎం పదవి కూడా అనుభవించి ఆ తర్వాత బీజేపీలో చేరిపోయిన సీఎం హేమంత్ సోరెన్ బాబాయ్ చంపై సోరెన్ ప్రభావం కొల్హాన్ లో ఎక్కువే. దీంతో ఆయన్ను చేర్చుకున్న బీజేపీ ఈసారి ఎలాగైనా ఇక్కడ ఆధిపత్యంపై ధీమాగా కనిపిస్తోంది.దశాబ్దాలుగా కొల్హాన్ జార్ఖండ్‌లోని అత్యంత శక్తిమంతమైన రాజకీయ ప్రముఖుల కోటగా ఉంది. వీరిలో అర్జున్ ముండా, మధు కోడా, చంపై సోరెన్, రఘుబర్ దాస్ వంటి నేతలు ఇక్కడి నుంచే గెలిచారు. 2019లో ఈ ప్రాంతంలో ఆధిపత్యం చెలాయించిన జేఎంఎం ఈసారి కూడా దాన్ని రిపీట్ చేయాలని పట్టుదలగా ఉంది. బీజేపీ దాన్ని బ్రేక్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది.

# శ్రీవారి భక్తులకు అరుదైన అవకాశం..!

అమరావతి :తిరుమలలో కార్తీక మాసం వేళ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏడాదిలో ఒక్క సారి మాత్రమే చోటు చేసుకునే అరుదైన కార్యక్రమం నేడు తిరమలలో ప్రారంభమైంది.కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహిస్తోంది. అదే విధంగా ఈ నెల 18న తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది.నేడు(బుధవారం) కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహిస్తున్నారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంధాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు.శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. అదే విధంగా, ఈ నెల 17న (ఆదివారం)న తిరుమలలో కార్తిక వనభోజనం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. చిన్న గజ వాహనంపై శ్రీ మలయప్ప స్వామి పరువేట మండపానికి చేరుకుంటారు.శేషాచల శ్రేణుల్లోని పచ్చని అడవుల్లో ఉన్న పార్వేట మండపానికి అమ్మవారు మరో పల్లకిపై ఊరేగింపుగా వస్తారు. గోగర్భం సమీపంలోని పార్వేట మండపంలో వనభోజన కార్యక్రమం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుంది.. అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్నారు. టిటిడి ఆధ్వర్యంలో నవంబరు 18వ తేదీన తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

# వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై అసెంబ్లీలో సర్కార్ ప్రకటన..!



విశాఖపట్నం: ఏపీలో వైజాగ్ మెట్రోప్రాజెక్టు నిర్మాణంపై ఇవాళ అసెంబ్లీలో ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మున్సిపల్ మంత్రి నారాయణ ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు సమాధాన ంగా వైజాగ్ మెట్రో వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక(సీఎంపి)సిద్దం చేసినట్లు నారాయణ తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పై ముందుకెళ్తామన్నారు.విభజన చట్టం ప్రకారం విజయవాడ,విశాఖకు మెట్రో రైలు పై ఫీజిబులిటీ రిపోర్ట్ ఇవ్వాలని ఉందని, దీంతో 2014లో డీపీఆర్ కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు అప్పటి టీడీపీ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించిందని మంత్రి నారాయణ తెలిపారు. 2015లో డీఎంఆర్సీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందన్నారు. వైజాగ్ లో 42.5 కిమీల నెట్ వర్క్ తో మూడు కారిడార్లతో మీడియం మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చారన్నారు. దాన్ని తర్వాత వైసీపీ ప్రభుత్వం పక్కనబెట్టి మరో కంపెనీతో నాలుగు కారిడార్ల కోసం డీపీఆర్ తీసుకుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్రప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రానికి ప్రతిపాదనలు చేశామన్నారు. మొదటి దశలో 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో నిర్మాణం చేస్తామన్నారు. మొదటి కారిడార్ ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ 34.4 కిమీ మేర, రెండో కారిడార్ లో గురుద్వార నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ 5.07 కిమీ మేర, మూడో కారిడార్ లో తాటిచెట్ల పాలెం నుంచి చిన వాల్తేరు వరకూ 6.75 కిమీ మేర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్దం చేసామన్నారు.మొత్తంగా 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్ట్ కు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర 12 స్టేషన్ల తో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేసామన్నారు. అయితే విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్న అంశాన్ని కూటమి నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు మంత్రి....ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్,ఎండాడ, హనుమంతుని వాక,మద్దిలపాలెం,విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం,గాజువాక,స్టీల్ ప్లాంట్ జంక్షన్ ల వద్ద టూ లెవల్ మెట్రో,ఫ్లై ఓవర్ లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# Not happy sight to see people dragged to street: Court sets rules on demolitions



Supreme Court on Wednesday, strongly opposing "arbitrary" demolition of buildings, issued pan-India guidelinesto govern bulldozer actions in cases of illegal construction and encroachments.Key directives include issuing a 15-day advance notice, video recording the procedure, and publicly displaying the spot report and avenue for legal challenge, among other measures.However, the guidelines will not apply if the unauthorised structure is on a public road, railway line, footpath or water body, or if demolition has been ordered by a court, the Supreme Court specified. The top court also stressed that the executive cannot become a judge and declare an accused guilty and demolish his house and remarked, "It is not a happy sight to see women, children and aged persons dragged to the streets overnight.Only structures found to be unauthorised and not compoundable will be demolished.No demolitions will be carried out without advance notice to the owner and the notice must also be prominently displayed on the structure.The show cause notice must be issued 15 days in advance, and it must specify the reason for demolition and the date of the hearing.A digital portal must be created within three months to provide details of the notice and the date it was publicly displayed near the structure.The order must explain why the extreme step of demolition is necessary.The order will not be implemented for 15 days from the date of receipt to allow the owner/occupier to remove unauthorised construction.The date for a personal hearing must be given, and the hearing must record the submissions of the owner.It must also determine whether the offence is compoundable or if partial demolition is possible.An auto-generated email must be sent to the Collector/District Magistrate as soon as the notice is issued to prevent backdating.A detailed spot report must be prepared, and a detailed video recording of the demolition, including police and officials present, must be made.The spot report must be displayed on the digital portal.Violation of these directions could lead to prosecution for contempt or other legal action.Concerned officials will be held responsible for the restitution of property if these guidelines are violated.

# 12 Maharashtra MLAs who make anti-incumbency look like a joke



Anti-incumbency is a natural process that leads to frequent changes in leadership in a particular assembly or constituency. In fact, anti-incumbent leaders work hard to reverse the trend to hold on to their seats.But the dynamics of Indian politics are such that their efforts often go in vain.Maharashtra will go to polls next week and while existing MLAs pull up their sock to secure enough votes to help them stay in power, 12 leaders do not have to worry about leaving office.The assembly elections in the third-largest state of India will be a power tussle between the two alliances -- the ruling Mahayuti and the Opposition Maha Vikas Aghadi (MVA). The upcoming election will be a litmus test for the BJP-led Mahayuti after a poor show in the Lok Sabha elections.

Who are the unbeatable MLAs of MH?

According to a report by Times of India, there are 12 Members of Legislative Assembly who have defied anti-incumbency with nine of them winning their respective seats for five consecutive years while three have been unbeatable seven times in a row.At least 11 of these MLAs are ready to contest again this year.Peasants and Workers Party of India's leader late Ganpatrao Deshmukh tops this list as he has won from the seat of Sangola 11 times straight, making him the longest-serving MLA in Maharashtra's history.

Other leaders who have longer terms include:
Congress' Balasaheb Thorat for eight terms
NCP-SP's Jayant Patil for seven terms
NCP's Dilip Walse Patil for seven terms
NCP's Ajit Pawar for seven terms
BJP's Vijaykumar Gavit for six terms
BJP's Girish Mahajan for six terms
BJP's Mangal Pratap Lodha for six terms
BJP's Radhakrishna Vikhe Patil six terms
NCP's Babanrao Shinde for six terms
Congress' Ranjit Kamble for five terms
NCP-SP's Shamrao Pandurang Patil for five terms
NCP's Hasan Mushrif for five terms

Is anti-incumbency going to play a role in polls?

Yes, ant-incumbency is one of the key challenges that the candidates face in a state that is already marred with rampant defections.However, the BJP, which is part of the Mahayuti alliance, is confident that its candidates won't face anti-incumbency."There's no anti-incumbency as far as the BJP is concerned. The party and the central government have done a fantastic job in Maharashtra under the leadership of Prime Minister Narendra Modi," said BJP candidate Ameet Satam.

# Kerala IAS Officer Suspended Over 'Hindu Officers' WhatsApp Group After Police Debunk His 'Phone Hack' Claim




The Kerala Government on Monday suspended an IAS officer for creating a WhatsApp group titled "Mallu Hindu Officers." The suspension order stated that the group aimed to 'foment division, sow disunity and break the solidarity within the cadres of the All India Services in the state".The action was taken against senior IAS officer K Gopalakrishnan, who was Director of Industries and Commerce after police disproved his claim that his phone had been hacked and that he had not created the group.The order further said Gopalakrishnan's act was found to be creating "communal formations and alignments within the cadres of the All India Services".

How the controversy erupted

The IAS officer had lodged a police complaint, alleging that unidentified cybercriminals hacked his mobile phone and created religious WhatsApp groups without his consent. According to his claim, the hackers assigned him as the admin for two groups- "Mallu Hindu Officers" and "Mallu Muslim Officers."He stated that the "Mallu Hindu Officers" group was created on October 30 and included several senior IAS officers. After other officers raised concerns about the inappropriateness of the group, he promptly deleted it.After the comprehensive probe, which was ordered by the Kerala Government, the police said they found no evidence of the IAS officer's phone being hacked and he had carried out a factory reset of the device several times before submitting it to the police for forensic examination.Gopalakrishnan was suspended by CM Pinarayi Vijayan after Chief Secretary Sarada Muraleedharan submitted his report in the case.

# Bengaluru To Mangaluru In 4 Hours: 335-Km New Expressway Connecting Coastal Karnataka




The Ministry of Road Transport and Highways (MoRTH) is working on an ambitious plan to create a high-speed expressway that will significantly improve connectivity between Bengaluru and Mangaluru.This expressway will span approximately 335 kilometers, offering seamless, all-weather road access, and is set to transform travel between southern and coastal Karnataka.

**Key Features of the Bengaluru - Mangaluru Expressway**

The expressway, which will stretch from Bengaluru to Mangaluru, aims to reduce the travel time between the two cities from the current 7-8 hours to just 4 hours. The project will be a 4-6 lane greenfield, access-controlled highway, bypassing the usual congested routes and providing quicker access to key areas like Hassan along the way.With the increasing traffic between the two cities, this expressway will serve as a crucial corridor for both commercial and passenger vehicles. It will also serve as an essential link between Bengaluru, one of India's major technology hubs, and Mangaluru, which is a key port city on the western coast.

**Progress and Bidding Details**

As of now, nine firms have submitted bids for preparing the Detailed Project Report (DPR) for the construction of the Bengaluru-Mangaluru Express way. MoRTH opened the technical bids for the project on Tuesday, and the next phase involves the evaluation of these technical bids. This process is expected to take a couple of months. Once completed, the financial bids of the technically qualified bidders will be opened to determine the most suitable consultant and contractor.The MoRTH had invited tenders for the project in June 2024, with a project timeline set for approximately 1.5 years for the DPR and an unknown estimated cost. The technical evaluation and subsequent contract awarding are expected to take place in 2025, with the final DPR likely to be completed by the end of 2026.Once the DPR is finalised, the project will move through various stages including land acquisition, environmental clearances, and other approvals. As of now, it is expected that construction work for the Bengaluru-Mangaluru Expressway will not commence before 2028. However, once operational, this expressway will greatly reduce travel time, making the long journey between the cities more efficient.The expressway will play a pivotal role in enhancing regional connectivity, reducing travel time, and providing faster access to key towns and cities between Bengaluru and Mangaluru. This development is also expected to have significant economic benefits by improving the transportation of goods and services along this corridor.Once completed, the Bengaluru-Mangaluru Expressway will be a major infrastructure milestone in Karnataka, potentially benefiting millions of commuters, tourists, and businesses that rely on this critical route. For those interested in staying updated on the project's progress, further information and updates will be available on platforms dedicated to the Mangaluru-Bengaluru Expressway project.

# India's Fertility Rate Declines To 2%. Why It's Not All Good News

India, currently the world's most populous country, has seen significant changes in its demographic landscape over the past few decades.As of November 2024, the country's population stands at 145.56 crore, a figure that has overtaken China, marking a historic shift in global population dynamics. However, the nation is also experiencing a notable decline in its fertility rate, a trend that carries both positive and negative consequences for the future.

**Decline in Fertility Rate: A Global and National Trend**

The global population, which stood at around 250 crore in 1950, has now surged past 800 crore. While this exponential growth has sparked debates about whether a growing global population is a blessing or a burden, the decline in birth rates worldwide is becoming increasingly apparent. According to United Nations estimates, India's fertility rate, which was 6.2 children per woman in 1950, has now fallen to below 2. If current trends persist, India's fertility rate could dip to 1.3 by 2050, marking a dramatic shift in the demographic profile of the country.The fertility rate of 2.1 children per woman is considered the replacement level, meaning that below this level, a population begins to shrink over time. India, however, is not alone in this phenomenon. By 2050, the global fertility rate is expected to decrease to 1.8, and by 2100, it could fall further to 1.6. This decline presents a mixed bag of challenges and opportunities for countries like India, where the demographic transition could have long-term implications for economic growth, social stability, and labour markets.

**The Changing Face of India's Population**

India's population is still growing, but at a slower pace. In 2021, approximately 2 crore children were born in the country,



but projections suggest that this number will decrease to just 1.3 crore by 2050. Meanwhile, the global total number of births has also been declining, from 14.2 crore in 2016 to nearly 1.29 crore in 2021. Despite these changes, low-income countries are expected to experience the highest fertility rates in the coming decades, contributing to significant challenges in managing infrastructure and resources.In India, the shift from a high fertility rate to a low fertility rate is partly driven by social and economic factors. These include delayed marriages, greater access to education and family planning, and shifting priorities in terms of career and economic stability. Women, particularly in urban areas, are having fewer children, often due to later marriages and a growing focus on careers and personal development. These trends are expected to continue, which will significantly alter the demographic structure of the country over the next few decades.

**The Advantages of a Declining Fertility Rate**

While many might view a declining fertility rate as a challenge, there are several advantages to this demographic shift, especially from the perspective of resource management and quality of life. A decrease in the fertility rate generally leads to a more manageable population growth, reducing strain on resources such as food, water, and energy. With fewer children to support, governments may be able to invest more in healthcare, education, and social services, potentially improving living standards for the general population.Research also suggests that women may directly benefit from lower fertility rates. Studies indicate that women who have fewer children tend to live longer on average. For example, women who have only one child tend to live about six years longer than those who have large families. In addition to longer life expectancy, lower fertility rates often correlate with improved health outcomes for women, including better maternal health and lower child mortality rates. Furthe rmore, a smaller and more controlled population could lead to better access to resources per capita. With fewer people to provide for, the economy could see more targeted investments in infrastructure and development projects, creating more sustainable growth in the long term.

**The Disadvantages: Risks of a Shrinking Population**

However, the decline in fertility rates is not without its challenges. The most pressing concern is the potential for an ageing population. As the fertility rate falls, the proportion of young people in society diminishes, while the elderly population increases. This demographic shift could lead to a shortage of working-age individuals, creating labour market imbalances and a strain on social security systems. Countries with declining birth rates, including India, may face difficulties sustaining economic growth if there is insufficient young labour to support older generations.In India, the population of children aged 0-14 years has already begun to decline, from 36.4 crore in 2001 to 34 crore in 2024. Meanwhile, the number of people aged 60 and above has more than doubled, from 6.1 crore in 1991 to an estimated 15 crore by 2024. This ageing population could pose significant challenges to healthcare systems, pensions, and social welfare programmes, all of which will require greater resources as the number of elderly citizens grows.Moreover, a smaller population could also lead to regional and social imbalances, particularly in rural areas where birth rates remain relatively higher than in urban centres. In the future, this could exacerbate issues such as migration to cities, unemployment, and social inequality.

**Global Trends: Fertility Decline and Its Implications**

The fertility rate decline is not exclusive to India; it is part of a broader global trend. As fertility rates fall in both developed and developing nations, the challenges of a shrinking workforce and an ageing population are becoming more pronounced. However, the situation is more critical in low-income countries, where high fertility rates continue to pose significant challenges to infrastructure and resource management.According to a 2021 study by the Global Burden of Disease (GBD), the share of live births in low-income countries is expected to double from 18 per cent in 2021 to 35 per cent by 2100. If these countries do not address the reproductive health challenges that contribute to high fertility rates, they may face increased pressure on resources, healthcare, and education systems.India's declining fertility rate presents both opportunities and challenges. While a smaller population could lead to better resource distribution and improved quality of life, the long-term effects of an ageing population and a shrinking labour force cannot be ignored. Policymakers will need to address these demographic shifts with targeted strategies, such as improving labour force participation among the elderly, investing in healthcare for an ageing population, and fostering inclusive economic growth.

## 4 Indians burned to death in car after Tesla 'electronic doors failed'; sole survivor's saviour speaks out

Four Indian friends, including two siblings, died in a burning Tesla in Toronto, Canada, on October 24. The deceased victims from Gujarat were previously identified as Ketaba Gohil (29) and her brother Neelraj (25), Jayrajsingh Sisodia and Digvijay Patel.The fiery tragedy happened last month when the electronic vehicle burst into flames after hitting a guard rail.The sole survivor of the incident was a woman in her 20s, who fortunately made it out after Rick Harper, a heroic Canada Post employee, smashed a window of the burning Model Y with a metal pole.Sole survivor's heroic saviour opens up about the incidentHarper has since spoken out about the blazing tragedy that claimed the lives of four friends, questioning Tesla 's safety design after the Toronto accident.As the Toronto Star recorded, the Canada Post hero confirmed that he "couldn't open the doors."He expl ained, "I would assume the young lady would have tried to open the door from the inside, becau se she was pretty desperate to get out.""I don't know if that was the battery or what. But she coul dn't get out." Harper told the outlet that as soon as he broke one of the car's windows, the stressed-out woman fell out of the car head-first. Due to the thick sm oke covering the car's interior, Harper didn't realise then that other people were also trapped inside.

Fiery Tesla's safety design under scrutiny

While the cause of the crash is still being investigated, the case has drawn attention to Tesla's electronic doors failing the victims. The EV's doors need power to open as a button unlocks them instead of handles.


## India ships first powerful Akash air defence missile system battery to...., it's not Israel

New Delhi: In a significant advancement for India's defence exports, the first Akash weapon system battery has been shipped to a foreign nation.No, it is not Israel. Although India and Israel share a strong and growing bilateral relationship, particularly in the areas of defense, technology, and trade. However, the recipient country is not Israel. Its... read the detailed story to know more.India ships first powerful Akash air defence missile system battery to...., it's not IsraelWell, the first Akash weapon system battery has been shipped to Armenia, making it the second missile system exported by India. Developed by the Defence Research and Development Organization, the Akash system is a surface-to-air missile (SAM) capable of targeting fighter jets, cruise and air-to-surface missiles, drones, and other aerial threats within a range of 25 km.Produced by Bharat Electronics Limited (BEL), each Akash weapon system battery includes a Rajendra 3D passive electronically scanned array radar and four launchers, each equipped with three interlinked missiles.Sanjeev Kumar, Secretary of




Defence Production in the Ministry of Defence, "flagged off the first Akash Weapon System Battery to a Friendly Foreign Country." As per The New Indian Express report, Bharat Electro nics Limited (BEL) stated on Monday, "This event reflects India's growing capabilities in defence technology and manufacturing."According to The New Indian Express, the Union Cabinet approved the export of the Akash Missile System in December 2020. Defence Minister Rajnath Singh noted that the export version of the Akash missile will differ from the system used by the Indian armed forces, the report added. He emphasized that the missile system comprises over 96 per cent indigenous components. The Akash missile was inducted into the Indian Air Force in 2014 and the Indian Army in 2015.In 2022, Armenia signed a deal with India to purchase 15 Akash missile systems valued at approximately Rs 6,000 crore, becoming the first foreign country to acquire this missile system.As per the Asianet News Hindi report, Akash missile systems can destroy aircraft within a range of 30-35 km and at altitudes up to 18,000 meters. It carries up to 60 kilograms of explosives and is capable of intercepting both cruise and ballistic missiles.In 2022, India also secured a significant defence export deal with the Philip pines for the supply of BrahMos supersonic cruise missiles, marking the country's first major defence export order. The Akash missile system is highly mobile, capable of being deplo yed on both wheeled and tracked vehicles. Bharat Electronics Limited (BEL) stated that it contributed to this achiev ement by providing key Ground Supp ort Equipment, including Surveillance Radars, Missile Guidance Radars, and C4I systems.







# వన్డే క్రికెట్ చరిత్రలో రోహిత్.. రికార్డు ఇప్పటికీ పదిలం




భారత కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఎన్నో రికార్డులు ఉన్నాయి. వన్డే చరిత్రలో ఎక్కువ డబుల్ సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా కొనసాగుతున్న 'హిట్‌మ్యాన్' రికార్డు ఒకటి ఇప్పటికీ చెక్కుచెదరలేదు. అదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. పదేళ్ల కిందట శ్రీలంకపై రోహిత్ 264 పరుగులు చేశాడు. అప్పటికే వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ చేసిన క్రికెటర్‌గా భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ నిలవగా.. అతడి రికార్డును 2014 నవంబర్ 13న రోహిత్ తన రెండో డబుల్ సెంచరీతో అధిగమించాడు. అంతకుముందు ఏడాది (2013లోనే) రోహిత్ మొదటి ద్విశతకం చేశాడు. సంవత్సరం వ్యవధిలోనే రెండు డబుల్ సెంచరీలు చేయడం విశేషం.

**బాదుడే బాదుడు**

శ్రీలంక 2014లో భారత పర్యటనకు వచ్చింది. ఐదు వన్డేల సిరీస్‌ను టీమ్‌ఇండియా 5-0 తేడాతో కైవసం చేసుకుంది. మరీ ముఖ్యంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో రోహిత్ శర్మ విశ్వరూపం చూపించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఐదు వికెట్ల నష్టానికి 404 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (264: 173 బంతుల్లో 33 ఫోర్లు, 9 సిక్స్‌లు) ఓపెనర్‌గా వచ్చాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి ఔటై పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్‌గా అజింక్య రహానె (28), అంబటి రాయుడు (8) త్వరగా ఔటైనప్పటికీ.. విరాట్ కోహ్లి (66)తో కలిసి రోహిత్ మూడో వికెట్‌కు 202 పరుగులు జోడించాడు. మళ్లీ కోహ్లి, సురేశ్ రైనా (11) స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు. అప్పటికే సెంచరీ సాధించిన రోహిత్.. రాబిన్ ఉతప్ప (16లి)తో ఐదో వికెట్‌కు 128 పరుగులు జోడించాడు. ఇందులో ఉతప్ప ఓవైపు క్రీజ్‌లో ఉండిపోగా.. రోహిత్ బాదుడే లక్ష్యంగా ఆడాడు. వీరి కాంబినేషన్‌లో రోహిత్ డబుల్ సెంచరీకి చేరుకున్నాడు. అనంతరం లక్ష్య ఛేదనలో శ్రీలంక 251 పరుగులకు ఆలౌటైంది. ధవళ్ కులకర్ణి (3/34), ఉమేశ్ యాదవ్ (2/38), స్టువర్ట్ బిన్నీ (2/55), అక్షర్ పటేల్ (2/51) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును రోహిత్ సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతడికి బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రూ. 2,64,000 చెక్ అందించింది.

**రోహిత్ డబుల్ సెంచరీలు ఇవే..**

ఇప్పటి వరకు రోహిత్ శర్మ వన్డేల్లో మూడు ద్విశతకాలు బాదాడు. అందులో రెండు శ్రీలంకపైనే కావడం విశేషం. తొలుత ఆస్ట్రేలియాపై (2013లో) 209 పరుగులు చేసిన రోహిత్.. మరుసటి ఏడాదే (2014లో) 264 పరుగులను శ్రీలంకపై సాధించాడు. శ్రీలంకపైనే 2017లో 208 పరుగులతో అజేయంగా నిలిచి మూడో ద్విశతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటికీ వన్డేల్లో రోహిత్ పేరిటే అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు ఉండగా.. కివీస్ మాజీ ఆటగాడు మార్టిన్ గప్తిల్ (2015లో) 234 పరుగులు చేసినా.. రోహిత్ రికార్డును మాత్రం టచ్ చేయలేకపోయాడు.

# విరాట్ ఫామ్‌పై విమర్శలు.. అపహాస్యం చేసేందుకు కాదు: గంభీర్ వ్యాఖ్యలపై పాంటింగ్


బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు భారత్ ఇప్పటికే అక్కడికి చేరుకుంది.రెండువారాల ముందుగానే ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఈ క్రమంలో కోహ్లి ఫామ్‌పై ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ విమర్శలు చేయగా.. భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కౌంటర్ ఇచ్చాడు. తాజాగా గంభీర్ వ్యాఖ్యలపై పాంటింగ్ స్పందించాడు. తానేమీ కోహ్లిని అపహాస్యం చేసేందుకు విమర్శలు చేయలేదని వెల్లడించాడు."విరాట్ కోహ్లి క్లాస్ క్రికెటర్. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్. ఇటీవల అతడి ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశా. ఇదే మాటను విరాట్‌ను అడిగినా.. అతడు కూడా అదే సమాధానం చెబుతాడు. అంతకుముందు వరుసగా సెంచరీలతో అదరగొట్టిన అతడు.. ఇప్పుడు ఆ స్థాయిలో ఆడలేకపోతున్నాడు. ఇది ఏమాత్రమూ అతడిని కించపరిచినట్లు కాదు. గతంలో ఆస్ట్రేలియాలో అతడు చాలా అద్భుతంగా ఆడాడు. తప్పకుండా మరోసారి చెలరేగేందుకు అవకాశం ఉంది. సాధారణంగా గంభీర్ వ్యాఖ్యలకు నేను ఆశ్చర్యపోయేవాడిని కాదు. కానీ, ప్రధాన కోచ్‌గా ఉంటూ అతడు స్పందించిన విధానమే నన్ను సర్‌ప్రైజ్ చేసింది" అని పాంటింగ్ వ్యాఖ్యానించాడు.

నీకెందుకు పాంటింగ్..?: షేన్ లీ

విరాట్ కోహ్లిపై రికీ చేసిన వ్యాఖ్యలను ఆసీస్ మాజీ క్రికెటర్ షేన్ లీ కూడా తప్పుబట్టాడు. భారీ సిరీస్ నేపథ్యంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నాడు. "రికీ పాంటింగ్.. నువ్వు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సరైనవి కావు. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరైన కోహ్లిని రెచ్చగొట్టేలా మాట్లాడటం మంచిది కాదు. ఒక్కసారి అతడు కుదురుకున్నాడంటే ఆసీస్‌కు మరోసారి చుక్కలు చూపిస్తాడు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ రసవత్తరంగా ఉంటుందని భావిస్తున్నా. భారత్ ఞూ%- ఆసీస్ ఞూ% జట్ల మధ్య జరిగిన అనధికారిక టెస్టుల్లోనే బాల్ టాంపరింగ్ వివాదం వచ్చింది. ఇప్పుడు కోహ్లిని ఉద్దేశించి పాంటింగ్ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. అయితే, ఆసీస్‌కు నాణ్యమైన బౌలింగ్ ఎటాక్ ఉంది. కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్, నాథన్ లైయన్ మంచి లయతో బౌలింగ్ చేస్తున్నారు" అని షేన్ లీ వ్యాఖ్యానించాడు.

# 'పుష్ప 2' శ్రీలీల కిస్సిక్ పూర్తి..!

ప్రస్తుతం ఇండియన్ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల జాబితాలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పుష్ప 2 సినిమా ముందు వరుసలో ఉంటుంది అనడంలో సందేహం లేదు. పుష్ప పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసింది. ముఖ్యంగా బాలీవుడ్ ప్రేక్షకులు పుష్ప సినిమాకు వంద కోట్ల వసూళ్లు కట్టబెట్టారు. జీరో ప్రమోషన్స్ తో ఉత్తర భారతంలో వంద కోట్ల వసూళ్లు సాధించిన పుష్ప కి సీక్వెల్‌గా రాబోతున్న పుష్ప 2 సినిమా అక్కడ ఏ స్థాయిలో వసూళ్లు సాధిస్తాయో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 17న విడుదల చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.ట్రైలర్ విడుదలకు ముందే షూటింగ్ కి గుమ్మడి కాయ కొట్టేశారు. గత మూడు నాలుగు రోజులుగా షూట్ చేస్తున్న పుష్ప 2 ఐటెం సాంగ్ పూర్తి అయింది. అల్లు అర్జున్, శ్రీలీల నువ్వా నేనా అన్నట్లుగా డాన్స్ చేశారని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కిస్సిక్ అంటూ సాగే ఈ పాటతో పుష్ప 2 పై అంచనాలు మరింతగా పెరగడం ఖాయం. ట్రైలర్ విడుదల తర్వాత ప్రత్యేక రోజు ఏదైనా చూసి కిస్సిక్ ఐటెం సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న అంచనాల కారణంగా రూ.1400 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిన పుష్ప 2 ట్రైలర్, ఐటెం సాంగ్ తర్వాత మరింతగా బజ్ పెరిగే అవకాశాలు ఉన్నాయి.ఓపెనింగ్ వసూళ్లు రూ.500 కోట్లు ఉండాలనే పట్టుదలతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే దాదాపు అయిదు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఐటెం సాంగ్‌ను తెరకెక్కించారని తెలుస్తోంది. ఐటెం సాంగ్‌లో నటించినందుకు గాను శ్రీలీలకు ఏకంగా రూ.2 కోట్ల పారితోషికంను మైత్రి మూవీ మేకర్స్ వారు ఇచ్చారని తెలుస్తోంది. దాదాపు రూ.100 కోట్లను ప్రమోషన్ కోసం ఖర్చు చేస్తున్న మైత్రి వారు పుష్ప 2 కి ఓవరాల్‌గా రూ.500 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని తెలుస్తోంది. అల్లు అర్జున్ కెరీర్‌లోనే కాకుండా టాలీవుడ్‌లోనూ ఇది చాలా పెద్ద సినిమా అంటూ ప్రత్యేకతను చాటుకుంది. ముందు ముందు పుష్ప రికార్డులకు బాక్సాఫీస్ బద్దలు కావడం ఖాయం.రికార్డ్ బ్రేకింగ్ వసూళ్లు పుష్ప 2 సాధించబోతుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. శ్రీలీల ఐటం సాంగ్ తో వసూళ్లు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి పుష్ప 2 సినిమా స్థాయి రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ఐటెం సాంగ్ షూటింగ్ పూర్తి చేసుకోవడంతో ఏ క్షణంలో అయినా పాట విడుదలకు సంబంధించిన ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు ఎప్పటిలాగే దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించాడు. అయితే రీ రికార్డింగ్ కోసం తమన్ ను వాడుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం చెన్నైలో తన స్టూడియోలో పుష్ప 2 కోసం తమన్ వర్క్ చేస్తున్నాడట.






# ప్రభాస్ సినిమా.. హ్యారీపోటర్ రేంజ్ లో?

హాలీవుడ్ లో 'హ్యారీపోటర్' సిరీస్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చిన్న పిల్లలకి ఇది బాగా ఇష్టమైన మూవీ ఫ్రాంచైజ్ అని చెప్పాలి. హాలీవుడ్ ఫోక్ టేల్స్ కథల ఆధారంగా ఈ 'హ్యారీపోటర్' సిరీస్ ని తెరకెక్కించారు. ఈ సిరీస్ లో ఇప్పటి వరకు 8 సినిమాలు వచ్చాయి. హాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ వార్నర్ బ్రదర్స్ కి అత్యంత ప్రతిష్టాత్మక ఫ్రాంచైజ్ లలో ఇది ఒకటి. కంప్లీట్ ఫిక్షనల్ ప్రపంచంలో ఈ కథ నడుస్తూ ఉంటుంది.ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇప్పటి వరకు ఈ తరహా కథని ఎవరూ ప్రయత్నం చేయలేదు. వందల కోట్ల బడ్జెట్ తో ఇలాంటి కథలని తెరకెక్కించాల్సి ఉంటుంది. అందుకే ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఈ తరహా కథలు చెప్పే సాహసం చేయరు. అయితే ఇప్పుడు ఇండియన్ సినిమా స్టాండర్డ్ పెరిగాయి. వందల కోట్ల బడ్జెట్ తో సినిమాలు చేస్తున్నారు. ముఖ్యంగా డార్లింగ్ ప్రభాస్ మీద ఎంత బడ్జెట్ అయిన పెట్టడానికి నిర్మాతలు ముందుకొస్తున్నారు.ప్రస్తుతం ప్రభాస్ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో 'ది రాజాసాబ్' సినిమాని మారుతి దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హర్రర్ కామెడీ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఇప్పటికే నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మూవీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవ్వరి అంచనాలకి అందని విధంగా ఉంటుందని అన్నారు. ఇదిలా ఉంటే ప్రభాస్ తో 'స్పిరిట్' సినిమాని నిర్మిస్తున్న టి-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ ది రాజాసాబ్ సినిమాని హ్యారీపోటర్ తో పోల్చారు.ఇందులో కొన్ని సన్నివేశాలు చూశానని, అవి 'హ్యారీపోటర్' తరహాలో ఉన్నాయని అన్నారు. కచ్చితంగా మూవీ ఆడియన్స్ ని కొత్త అనుభూతి అందించే అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రభాస్ తో 'స్పిరిట్' కాకుండా మరో సినిమా కూడా చేయబోతున్నట్లు భూషణ్ కుమార్ తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ తో కలిసి ఆ సినిమా నిర్మించనున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ తో మరల కలిసి పని చేయడం హ్యాపీగా ఉందని భూషణ్ కుమార్ అన్నారు.ఇదిలా ఉంటే 'ది రాజాసాబ్' మూవీ 2025 ఏప్రిల్ 10న రిలీజ్ కానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ సినిమా చేస్తున్నాడనే ప్రచారం వచ్చినపుడు కొంతమంది కరెక్ట్ కాంబినేషన్ కాదని విమర్శలు చేశారు. అయితే 'ది రాజసాబ్' పోస్టర్స్, కంటెంట్ తో సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ పెంచేస్తున్నారు. 'హ్యారీపోటర్' తరహాలో ఈ సినిమాలో ఎలిమెంట్స్ ఉంటాయని భూషణ్ కుమార్ చెప్పిన మాటలు కూడా సినిమాకి బూస్టింగ్ అవుతాయని అనుకుంటున్నారు.



# అందుకే ఆమె 'క్వీన్ ఆఫ్ బాక్సాఫీస్'..!

నేచురల్ యాక్టింగ్ తో, అదిరిపోయే డ్యాన్స్ లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ సాయి పల్లవి. చేసింది తక్కువ సినిమాలే అయినా, స్టార్ హీరోలతో సమానంగా ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇటీవల "అమరన్" వంటి డబ్బింగ్ మూవీతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో శివ కార్తికేయన్ కు జోడీగా నటించింది. దీపావళి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది.'అమరన్' మూవీలో సాయి పల్లవి నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో, ముకుంద్ భార్య ఇంధు రెబెక్కా వర్గీస్ పాత్రలో ఆమె నటించింది. నటించింది అనడం కంటే జీవించింది అనడం కరెక్ట్ ఏమో. ఎందుకంటే అంత అద్భుతంగా ఆమె తన పాత్రను పోషించింది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఆమె యాక్టింగ్ ను ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు.'అమరన్' సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. ఇప్పటికే వరల్డ్ వైడ్ గా రూ. 250 కోట్ల కలెక్షన్స్ మార్క్ ను టచ్ చేసింది. తమిళంలోనే కాదు, తెలుగులోనూ మంచి వసూళ్ళు రాబడుతోంది. దీనికి కారణం సాయి పల్లవి అనే సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగులో దీన్ని సాయి పల్లవి సినిమాగానే చూస్తున్నారు. మన దగ్గర ఈ రేంజ్ లో ఈ సినిమా ఆడటానికి ఆమెనే మెయిన్ రీజన్ అని చెప్పాలి.నిజానికి 'అమరన్' విడుదలకు ముందు సోషల్ మీడియాలో సాయి పల్లవిపై గట్టిగా నెగెటివ్ క్యాంపెయిన్ నడిచింది. కొందరు కావాలని ఓ పాత వీడియోని తీసుకొచ్చి, ఆమెను విపరీతంగా ట్రోల్ చేశారు. ఆమె నటించే చిత్రాలను బాయ్ కాట్ చేయాలంటూ పెద్ద ఎత్తున ట్రెండ్ కూడా చేశారు. దీంతో ఈ సినిమా రిలీజ్ కు ఏమైనా అడ్డంకులు వస్తాయేమో? ఈ ఎఫెక్ట్ రిజల్ట్ మీద ప్రభావం చూపుతుందేమో? అని అందరూ ఆలోచించారు. కానీ పల్లవి పెర్ఫార్మెన్స్ ముందు ఏ కాంట్రవర్సీ నిలబడలేకపోయింది.కాంట్రవర్సీలు మర్చిపోయి ఆడియన్స్ సాయి పల్లవిని అక్కున చేర్చుకున్నారు. ఏమీ పట్టించుకోకుండా 'అమరన్' చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఆమె నటనకు స్టాండింగ్ ఒవేషన్ కూడా అందుకుంది. రియల్ లైఫ్ క్యారక్టర్ లో అంతే అద్భుతంగా, సహజంగా నటించిందని అంతా కొనియాడుతున్నారు. ఇప్పుడు కేవలం ఆమె కోసం థియేటర్లకు వస్తోన్న ఆడియన్స్ ఉన్నారంటే, ఆమెకున్న క్రేజ్ ఎలాంటిదో అర్థం అవుతుంది. నిజంగా ఇలాంటి ప్రేమ, ఆదరణ చాలా తక్కువ మంది హీరోయిన్లకే దొరుకుతుంది.'ప్రేమమ్' అనే మలయాళ మూవీతో తొలిసారిగా హీరోయిన్ గా పరిచయమైన సాయిపల్లవి.. 'ఫిదా' చిత్రంతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. వచ్చీ రావడంతో బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. అప్పటి నుండే రెగ్యులర్ కమర్షియల్ సినిమాల జోలికి వెళ్లకుండా.. చాలా సెలెక్టివ్ గా స్క్రిప్ట్ ఎంచుకుంటూ వచ్చింది. నటనకు స్కోప్ ఉండే కంటెంట్-ఓరియెంటెడ్ సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చింది. ఈ క్రమంలో వచ్చిన 'లవ్ స్టోరీ', 'శ్యామ్ సింఘ రాయ్' 'గార్గి' లాంటి విజయవంతమైన చిత్రాలు ఆమె స్క్రిప్ట్ జడ్జిమెంట్ ను ఎలా ఉంటుందనే విషయాన్ని తెలియజేస్తాయి.సుకుమార్ లాంటి స్టార్ డైరెక్టర్.. సాయి పల్లవిని లేడీ పవర్ స్టార్ అని పేర్కొన్నారు. అక్కినేని నాగచైతన్య లాంటి హీరో ఆమెను కింగ్ ఆఫ్ బాక్సాఫీస్ గా అభివర్ణించారు. గ్లామర్ రోల్స్ చేయకుండా, కమర్షియల్ సినిమాలలో నటించకుండానే.. ఈ స్థాయిలో ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఏర్పరచుకోవడం, వరుస హిట్లు సాధించడం ఈ జనరేషన్ లో ఎవరికీ సాధ్యం కాదు. అందుకే ఆమె కింగ్ ఆఫ్ బాక్సాఫీస్. అమరన్ తో మంచి హిట్టు కొట్టిన సాయి పల్లవి.. వచ్చే ఏడాది 'తండేల్' మూవీతో రానుంది. 'లవ్ స్టోరీ' తర్వత చైతూ - పల్లవి కాంబోలో వస్తున్న చిత్రమిది. ఇది కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని అభిమానులు నమ్ముతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM